95 NEWS ప్రతిక్షణం ప్రజాక్షేమం కోసం
ఎలక్ట్రానిక్ మీడియా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్

# 95 న్యూస్ e పేపర్

ఎడిటర్ :ఎస్ కె. సిరాజుల్

సంపుటి 02 సంచిక 334

సోమవారం ఫిబ్రవరి 9, 2026 పేజీలు 8 వెల-5







### సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే

# ఏ నిర్ణయమూ తీసుకోం

- సింగరేణి పేరుతో విషప్రచారం తట్టుకోం: రేవంత్‌రెడ్డి
- కార్మికులకు నష్టం చేస్తే ఊరుకోం: సీఎం హెచ్చరిక
- బీఆర్ఎస్ అంటే బ్లాక్‌మెయిల్ రాజకీయ సమితి: సీఎం
- కేసీఆర్--కేటీఆర్‌ను కాపాడుతోంది ఎవరు?: రేవంత్‌రెడ్డి

**గణపురం:**
సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే ఏ నిర్ణయమూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొందరు ప్రభుత్వంపై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్నారని, మెడికల్ బోర్డు విషయంలో విషం చిమ్మితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల వల్లే ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందన్నారు.

పుర ఎన్నికల ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. రేగొండ మండలం కొడవటంచ చేరుకున్న సీఎం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని సందర్శించి, పక్కనే ఉన్న బాలాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రూ.12.15 కోట్లతో చేపడుతున్న ఆలయ పునర్నిర్మాణం, అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ పనుల్లో భాగంగా నిర్మించిన వసతి గృహ భవనాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం గణపురం మండలం చెల్పూర్ పరిధిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. "ఉమ్మడి వరంగల్ జిల్లాకు గొప్ప చరిత్ర ఉంది. దేశానికే నాయకత్వం వహించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఈ ప్రాంతం నుంచే ప్రాతినిధ్యం వహించారు. తెలంగాణ ఉద్యమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాది కీలకపాత్ర. సింగరేణి కార్మికుల ప్రత్యేకతను ఉద్యమంలో చూశాం. భూపాలపల్లి జిల్లాను



కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. జిల్లాలను రద్దు చేసే ఆలోచన మాకు లేదు. జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేయాలంటే ప్రజలతో చర్చించే చేస్తాం. భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదు.. కొనసాగుతుంది.

**కేసీఆర్, కేటీఆర్‌ను కాపాడుతున్నది కిషన్‌రెడ్డి కాదా?**

2004-14 మధ్య 20లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇచ్చాం. గత పదేళ్లలో ఎవరికైనా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వచ్చిందా? కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవితకు మాత్రం ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. కేసీఆర్‌కు పేదల పట్ల ఎలాంటి పట్టింపు లేదు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ బీఆర్ఎస్‌కు.. ఇందిరమ్మ ఇళ్లు ఉన్న ఊరిలో ఓట్లన్నీ కాంగ్రెస్‌కు అని ఆనాడు చెప్పా. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు గంపగుత్తగా ఓట్లు వేశారు. ఏప్రిల్ తర్వాత ఇందిరమ్మ ఇళ్లు రెండో విడత ఇస్తాం. దక్షిణ కుంభమేళాగా సమ్మక్క.. సారలమ్మ జాతర నిర్వహించుకొన్నాం. బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న దేవాలయాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేస్తాం. అటవీ ప్రాంతంలో రిసార్ట్‌లను అభివృద్ధి చేస్తాం.బీఆర్ఎస్ నేతలు ఫోన్ ట్యాపింగ్ ద్వారా వ్యాపారులను బెదిరించి ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో రూ.1500 కోట్లు తీసుకున్నారు. బీఆర్ఎస్ అంటే బ్లాక్ మెయిల్ రాజకీయ సమితి. పాపాల ఊబిలో ఆ పార్టీ కూరుకుపోతుంది. కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావుగా మారి కేసీఆర్, కేటీఆర్ అరెస్టును ఆపుతున్నారు. 'నేను ముఖ్యమంత్రినా కేసీఆర్‌ను అరెస్టు చేయడానికి' అని కిషన్‌రెడ్డి చెబుతున్నారు. సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని సీబీఐ, ఈడీ కేసులతో అవమానిస్తున్నారు. కాళేశ్వరంలో అవినీతి చేసిన కేసీఆర్‌ను ఎందుకు అరెస్టు చేయడంలేదు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో కేటీఆర్‌ను కాపాడుతున్నది మీరు కాదా?" అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీని ఓడించేందుకు రూ.100 కోట్ల డీల్

## - కేంద్ర మంత్రి బండి సంజయ్

హైదరాబాద్: కరీంనగర్ లో కాంగ్రెస్, ఎంఐఎం వర్సెస్ బీజేపీ మధ్య ఆట స్టార్ట్ అయ్యిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇండియా పాకిస్తాన్‌ను చిత్తు చేసినట్లుగా కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలకు బుద్ధి చెప్పండని పిలుపునిచ్చారు. ఆదివారం (ఫిబ్రవరి 8) కరీంనగర్‌లో ఆయన మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్, ఎంఐఎం రహస్య సమావేశం పెట్టుకుందని.. బీజేపీ 50 సీట్లలో గెలవబోతోందని





తెలిసి రూ.100 కోట్లతో ఓట్లను కొనేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. పెద్ద ఎత్తున ఓట్లను కొని గెలవాలని కుట్ర చేస్తున్నయన్నారు. బీజేపీకి ఇల్లు, కుటుంబం ముఖ్యం కాదని.. దేశం, ధర్మమే ముఖ్యమని పేర్కొన్నారు. బీజేపీని గెలిపిస్తే కరీంనగర్ కు రక్షణ కవచంగా మారుతానన్నారు. బీజేపీ ఓడిపోతే కరీంనగర్ సర్వనాశనమయ్యే ప్రమాదముందని అన్నారు. ఒక్కొక్కరు ఒక్కో బస్తీని దత్తత తీసుకుని గంప గుత్త ఓట్లను బీజేపీకి వేయించండని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# దోచుకున్న సొమ్ము కోసం కేసీఆర్ కుటుంబంలో గొడవలు

- దోపిడీ సొమ్మే కుటుంబ చిచ్చు: సీతక్క
- కేసీఆర్ కుటుంబంలో ఆస్తి యుద్ధం: మంత్రి ఆరోపణ
- దోచుకున్నదానికే గొడవలు: సీతక్క ఫైర్
- బీఆర్ఎస్, బీజేపీలకు ఓటేస్తే మురిగిపోతారు: సీతక్క



యాదాద్రి భువనగిరి
పదేండ్లుపాలించి దోచుకున్న సొమ్ముకోసం కేసీఆర్‌కుటుంబంలో అన్నాచెల్లి బంధాలను మర్చి ఆస్తుకోసం గొడవలు పడుతున్నారని మంత్రి సీతక్క విమర్శించారు. కేసీఆర్ పాలనలో మున్సిపాలిటీలకు మంచినీళ్లు కూడా ఇవ్వలేదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మున్సిపాలిటీలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామన్నారు మంత్రి సీతక్క.బీఆర్ ఎస్ పాలనలో చేసిన అప్పులతో రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ.. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం..బీఆర్ఎస్, బీజేపీలకు ఓట్లు వేస్తే మురిగిపోయినట్లే.. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు సీతక్క.భువనగిరి మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మంత్రి సీతక్క కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈ ప్రచారంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిలు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్..

# రెండు పార్టీలు ఒక్కటే

- ఒకరు దొంగ.. మరొకరు దోపిడీ దొంగ: రామచంద్రరావు
- కాంగ్రెస్‌కీ బీఆర్ఎస్‌కీ తేడా లేదు: భాజపా నేత
- రెండు పార్టీల పాలన ఒకే బాట: రామచంద్రరావు
- ఓటర్లను మోసం చేస్తున్న రెండు పార్టీలు: భాజపా ఆరోపణ

**నల్గొండ:**
రాష్ట్రంలో కాంగ్రెస్‌కి ఓటేసినా.. బీఆర్ఎస్‌కు వేసినా ఒక్కటేనని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఎద్దేవా చేశారు. ఒకరు దొంగ అయితే.. మరొకరు దోపిడీ దొంగ అని ఆరోపించారు. బీఆర్ఎస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలు ఇప్పుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. అదే భాజపా నేతలు ఓడినా.. గెలిచినా ఒకే పార్టీలో ఉంటారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులనే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు.



2లో..

### 'మంత్రి పదవి ఇచ్చారు..

## ఎమ్మెల్సీ పదవి మాత్రం లేదు'

**హైదరాబాద్ :**
సుమారు మూడు నెలల క్రితం, అంటే జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల సమయంలో మహ్మద్ అజారుద్దీన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మంత్రి పదవిపై బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు విమర్శల వర్షం కురిపించారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడం బాగానే ఉన్నా, ఇంకా ఎమ్మెల్సీ పదవి ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. 'అజారుద్దీన్‌కు మంత్రి పదవి వచ్చి 3 నెలలైంది. ఇంకా ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేదు. ఇంకో మూడు నెలల్లో ఎమ్మెల్సీ కాకపోతే మంత్రి పదవి పోతుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మేం ప్రశ్నినందుకే.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి దక్కింది' అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు హరీష్‌రావు. అజారుద్దీన్ తెలంగాణ ప్రభుత్వంలో పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఈ పదవిని ఆయన 31 అక్టోబర్ 2025న స్వీకరించారు. అదేవిధంగా, ఆయన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కూడా కొనసాగుతున్నారు . అయితే ఎమ్మెల్సీగా లేరు. అంటే, ప్రస్తుతం ఆయనకు ఉన్న పదవి రాష్ట్ర మంత్రిగా ఉన్నారు కానీ ఎమ్మెల్సీగా లేరు. రాష్ట్ర మంత్రిగా ఉండాలంటే అటు ఎమ్మెల్యేగా కానీ, ఎమ్మెల్సీ కానీ ఉండాలి. ఇదే విషయాన్ని ప్రశ్నించారు హరీష్‌రావు.



# 'ఒక తప్పు ఓటు వేసినందుకు రెండేళ్లుగా గోస పడుతున్నాం'

**వరంగల్ :**
కాంగ్రెస్‌పై మరోసారి ధ్వజమెత్తారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఆడవాళ్ల మెడలో పుస్తెల తాడు దొంగతనం చేసే దండుపాళ్యం బ్యాచ్ అంటూ తీవ్రస్థాయిలో విమర్శించారు. ఒక తప్పు ఓటు వేసినందుకు రెండేళ్లుగా గోస పడుతున్నామని మరొకసారి ఆ తప్పు చేయొద్దన్నారు. వరంగల్ జిల్లా నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేటీఆర్ ప్రసంగించారు. 'మున్సిపల్ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయండి. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని దొంగ హామీలే. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఆడవాళ్ల మెడలో పుస్తెల తాడు దొంగతనం



చేసే దండుపాళ్యం బ్యాచ్. 11వ తేదీన జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలి' అని ప్రజల్ని కోరారు.



మిగతాది 2లో

# హైదరాబాద్లో వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..

## రెండు రోజుల్లో 604మందిపై కేసులు

- వీకెండ్ డ్రంక్ డ్రైవ్ తనిఖీలు: 604 కేసులు
- తాగి బండి నడిపితే కఠిన చర్యలు: రెండు రోజుల్లో 604 మంది పట్టుబాటు
- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ట్రాఫిక్ పోలీసుల ఉక్కుపాదం
- నగరంలో వీకెండ్ తనిఖీలు.. వందల కేసులు నమోదు

# 'పర్యావరణ నిర్లక్ష్యం జాతి మనుగడకు అత్యంత ప్రమాదకరం'

పర్యావరణాన్ని మనం ఎంతగా నిర్లక్ష్యం చేస్తే దాని పర్యవసానాలు మానవ జాతి మనుగడకు అంత ప్రమాదకరంగా పరిణమిస్తాయని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. పాత వ్యవసాయ పద్ధతులను పరిరక్షించుకోవడం వల్ల భూసారం, మనుషుల ఆరోగ్య ప్రయోజనాలే కాకుండా పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుందని, ఆ దిశగా ప్రజలు చైతన్యం పెంచుకోవాలని కోరారు.పశు సంపదను పెంచు కోలేకపోతే వచ్చే 5 ఏళ్లలో మన భూమి, మన వ్యవసాయం మనకు కాకుండా పోతాయని ఆయన హెచ్చరించారు.



# విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్స్టీన్ ఫైల్స్లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్స్టీన్ ఫైల్స్లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వరుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెలి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్థానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకో గలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీపే ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషజగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్లు అనుసరించిన విధానాలను రాహుల్గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

## హైదరాబాద్లో వీకెండ్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ సిటీలో డ్రంక్ అండ్ డ్రైవ్ పై ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ ఫోకస్ పెట్టారు. జీరో టాలరెన్స్ విధానంలో తాగి బండి నడిపినవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. వీకెండ్స్లో నగరవ్యాప్తంగా ప్రత్యేక తనిఖీలు చేస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వాహనదారులపై కేసులు నమోదు చేస్తున్నారు. గడిచిన రెండు రోజుల్లో హైదరాబాద్నగర వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 604మంది వాహనదారులపై కేసులు నమోదు చేసినట్లు హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవీస్ తెలిపారు.

రెండు రోజులుగా నగరవ్యాప్తంగా జరిపిన తనిఖీల్లో 604 మంది వాహనదారులపై కేసు నమోదు చేశారు. పట్టుబడిన వారిలో బైకర్స్ ఎక్కువగా ఉన్నారు. 492 మంది బైకిస్టులు, 42 మంది ఆటో డ్రైవర్లు, 70 మంది ఫోర్ వీలర్స్ ఇతర వాహన దారులపై కేసులు నమోదు చేశారు. వీరంతా అధికమొత్తంలో మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు పోలీసులు చెప్పారు.

ఈ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారుల్లో రక్తంలో ఆల్కహాల్ మోతాదుకు మించి ఉన్నట్లు తేలింది. అనుమతించిన పరిమితి 30 మైక్రోగ్రాములు మాత్రమే కాగా.. అంతకు నాలుగైదు రెట్లు ఉన్నట్లు గుర్తించారు. డ్రంక్ డ్రైవింగ్పై జీరో టాలరెన్స్ విధానం అమలు చేస్తున్నామని ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవిస్ స్పష్టం చేశారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉందన్నారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్.. రెండు పార్టీలు ఒక్కటే

మొదటిపేజీ తరువాయి

నల్గొండ క్లాక్ టవర్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్పొరేషన్ ఎన్నికల విజయ సంకల్ప సభలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం దారి మళ్లిస్తోందని విమర్శించారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్లో భాజపా జెండా ఎగరబోతోందని జోస్యం చెప్పారు. నల్గొండలో ఇప్పటికీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదన్నారు. భాజపాను గెలిపిస్తే నల్గొండను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు అవకాశాలు ఇచ్చారు.. ఒక్కసారి భాజపాకు అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. భాజపాకు అవకాశం ఇస్తే తెలంగాణను అవినీతి లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు.

## 'పర్యావరణ నిర్లక్ష్యం జాతి మనుగడకు అత్యంత ప్రమాదకరం'

మొదటిపేజీ తరువాయి

రంగారెడ్డి జిల్లా ఝుఝుశ్రీ మండలం అన్మాసుపల్లిలోని ఎర్త్ సెంటర్ లో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, భారత్ బీజ్ స్వరాజ్ మంచ్ సంయుక్తాధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన తెలంగాణ ద్వితీయ వార్షిక విత్తన పండుగ ముగింపు సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆర్టీఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ ముగింపు సమావేశంలో జాతీయ జీవవైవిధ్య ప్రాధికార సంస్థ మాజీ అధ్యక్షుడు అచలేందర్ రెడ్డి తదితర ముఖ్యులు పాల్గొన్నారు.

పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... దేశీ విత్తనాల గ్రేడింగ్ తో ప్రకృతి వ్యవసాయం లో కూడా అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి మాట్లాడుతూ... దేశీ విత్తనాలు దేశ సంపద అని, వాటి విస్తృత వినియోగానికి ప్రోత్సాహం ఇచ్చే రీతిలో ప్రణాళికా బద్ధమైన ప్రభుత్వ విధానాలు అవసరం అన్నారు. రైతు ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలే లక్ష్యంగా ఈ విధానాలు రూపొందాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు తగిన ప్రాధాన్యత ఇస్తేనే ప్రకృతి వ్యవసాయ పద్ధతు ల వినియోగం పెరుగుతుందన్నారు.

ప్రభుత్వ విధానాలలో మార్పు వచ్చినప్పుడే ప్రకృతి వ్యవసాయం సాధ్యమవుతుందని ఏపీ మాస్ వ్యవస్థాపకులు సీఎస్ రెడ్డి అన్నారు. రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు ఈ ఉద్యమం లో కీలక పాత్ర ఉందన్నారు. దేశీ విత్తనాల తో పంట దిగుబడి తగ్గుతుందనేది కేవలం ఒక అపోహేనని , వాటి వినియోగం వల్ల భూమి, మనుషుల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయానికి అనుగుణమైన ప్రత్యామ్నాయ విత్తన వ్యవస్థ ను బలోపేతం చేయాలన్నారు.

ప్రముఖ పర్యావరణ వేత్త దొంతి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం దేశంలో హైబ్రిడ్, దేశీ విత్తన వ్యవస్థల మధ్య సంఘర్షణ జరుగుతుందన్నారు. అనేక రాష్ట్రాల్లో కార్పొరేట్ ప్రయోజనాలతో కూడిన విత్తన వ్యవస్థను రైతులు సవాలు చేస్తూ ప్రకృతి వ్యవసాయ ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ప్రెసిడెంట్ లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రైతులు, శాస్త్రవేత్తలు, విధాన నిర్ణేతలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయ భాగస్వామ్యం తో విత్తన పండుగను విజయవంతంగా నిర్వహించామన్నారు. లక్ష్యం దిశగా ప్రయాణించాల్సిన దూరం ఇంకా చాలా ఉందని, మరింత స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక తో ముందుకు సాగుతామని ఆమె చెప్పారు

## నిరుద్యోగులకు నకిలీ డిఎస్పీ టోకరా ఉద్యోగాల పేరుతో లక్షల్లో వసూళ్లు

### -అరెస్ట్ చేసి విచారిస్తున్న పోలీసులు

పోలీస్ శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి అమాయకుల నుంచి లక్షలు కొట్టేశాడో దుర్మార్గుడు. చెల్లుబోయిన లోచన కుమార్ అనే వ్యక్తి నకిలీ డీఎస్పీ వేషంలో లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడ్డాడు. ఈ వ్యవహారం ప్రస్తుతం.. విశాఖ నగరంలో సంచలనం సృష్టిస్తోంది. 2019 నుంచి 2026 వరకు తాను డీఎస్పీ, ఎస్పీ అని చెబుతూ పలు మోసాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై విశాఖ పోలీసులు సీరియస్గా దర్యాప్తు చేపట్టారు. నెల్లూరు డీటీసీ(డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్)లో గెస్ట్ ఫ్యాకల్టీగా వెళ్లిన నకిలీ డీఎస్పీ.. పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు. నెల్లూరులో దొరికిన నకిలీ డీఎస్పీని విశాఖపట్నానికి తీసుకువచ్చారు పోలీసులు. గ్రూప్ 1 పరీక్షల్లో సత్తా చాటినట్లు లోచన కుమార్ పలు పత్రికల్లో ఫేక్ ప్రచారాలు చేశాడు. అతడిపై విశాఖ సిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ పీఎస్లో రెండు కేసులు, ఎంవీపీ పీఎస్, మల్కాపురం పీఎస్, ఫోర్త్ టౌన్ పీఎస్లలో చీటింగ్, ఎక్స్టార్షన్, జాబ్ ఫ్రాడ్ వంటి కేసులపై ఎఫ్ఐఆర్ నమోదయ్యాయి. సివిక్ సెంటర్ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ తీసుకున్నట్లు సోషల్ మీడియాలో బిల్డప్ ప్రచారాలకు దిగాడు. లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం పోలీసులు విచారణ చేపట్టారు. నకిలీ డీఎస్పీ లోచన కుమార్ మోసాలపై విశాఖపట్నం నగర పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇతనికి సహకరించిన వ్యక్తులు ఇంక ఎవరైనా ఉన్నారా, నగదు లావాదేవీలు ఎవరెవరి ఖాతాల్లోకి వెళ్లాయా అని ఆరా తీస్తున్నారు. ఇతర జిల్లాల్లోనూ ఇలాంటి కేసులు ఏమైనా ఉన్నాయా అనే కోణాల్లో పోలీసుల దర్యాప్తు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ కేసు నేపథ్యంలో పోలీసులు అభ్యర్థులకు ముఖ్య సూచనలు చేస్తున్నారు. పోలీస్, ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఎవరు డబ్బులు అడిగినా వెంటనే అప్రమత్తంగా ఉండాలని, అధికారిక నోటిఫికేషన్లు, నియామక పక్రియల ద్వారానే ఉద్యోగాలు వస్తాయని పోలీసులు గుర్తు చేశారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి డబ్బులడిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని సూచించారు.

## అమెరికాతో ఒప్పందం మనకే నష్టం మన రైతులకు తీరని అన్యాయం జరగనుంది

### - ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు

భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల అమెరికా రైతులకే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్లో పోస్టు చేశారు. 'ఇటీవల విడుదల చేసిన అమెరికా- భారత్ సంయుక్త ప్రకటనలో.. ఆ ఒప్పందంకి సంబంధంచిన వివరాలేమీ లేవు. భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదనే విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. అలాగే రష్యా నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తే 25 శాతం జరిమానాను భారత్పై తిరిగి విధించ్చని అమెరికా ప్రకటించింది' అని రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడిని ఆయన విమర్శించారు. ట్రంప్తో మోడీ దిగిన ఫొటోలను ప్రస్తావిస్తూ.. 'ఫొటో ఆప్స్ భారతదేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని, దౌత్య వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతీయ రైతులను పణంగా పెట్టి అమెరికన్ రైతులకు సహాయం చేయడానికి భారతదేశం దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. ఈ ఒప్పందంతో అమెరికా నుండి భారత్ వార్షిక దిగుమతులు మూడురెట్లు పెరుగుతాయి. మన దీర్ఘకాల వస్తువుల వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. భారత్ నుంచి అమెరికాకు ఐటి, ఇతర సేవల ఎగుమతులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతుంది. అలాగే అమెరికాకు ఎగుమతులు చేసే భారత్ వస్తువులపై గతకంటే ఎక్కువ సుంకాలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే.. ట్రంప్ను చేసుకున్న కౌగిలింతలు, దిగిన ఫొటోలు పెద్దగా ఫలించలేదు. నమస్తే ట్రంప్.. హౌడీ మోడీపై స్కోర్ చేసింది. స్నేహితుడు ఇకపై స్నేహితుడు కాదు అని జైరాం రమేశ్ అన్నారు.

## ముంబై మేయర్ పదవి బిజెపికే

**- బిజెపి మేయర్ అభ్యర్థిగా రితూ తావ్డే**
**- డిప్యూటి మేయర్గా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘాడి**
**- నామినేషన్లు దాఖలు..11న ఎన్నిక**

ముంబయి మేయర్ పదవిని బిజెపి దక్కించుకోవడం ఖాయమైంది. ఈ క్రమంలో అధికార మహాయుతి కూటమి అభ్యర్థిని ఖరారు చేసింది. భాజపా కార్పొరేటర్ రితూ తావ్డే ఈ బరిలోకి దిగనున్నట్లు ఆ పార్టీ నేత అమిత్ సతమ్ ప్రకటించారు. పార్టీ అగ్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానికంగా భాజపా సీనియర్ నేత అయిన రితూ మూడుసార్లు కార్పొరేటర్గా ఎన్నికయ్యారు. ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ విద్యా కమిటీ అధ్యక్షురాలిగా పనిచేసిన అనుభవం కూడా ఆమెకు ఉంది. ఇక, డిప్యూటీ మేయర్ పదవికి కూటమి అభ్యర్థిగా శివసేన కార్పొరేటర్ సంజయ్ శంకర్ ఘాడిని ఎంపిక చేసినట్లు సతమ్ వెల్లడించారు. రితూ, సంజయ్లు శనివారం నామినేషన్లు దాఖలు చేశారు. ఫిబ్రవరి 11న మధ్యాహ్నం ఈ మేయర్ ఎన్నిక జరగనుంది. కాగా.. బృహన్ ముంబయి కార్పొరేషన్ బీఎంసీలో 227 స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి ఘన విజయం సాధించింది. 118 చోట్ల (భాజపా 89, శివసేన 29) గెలుపును కైవసం చేసుకుంది. ఇక, శివసేన (యూబీటీ) 65, దాని మిత్రపక్షాలైన మహారాష్ట్ర నవనిర్మాణ సేన 6, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (శరద్పవార్) 1, కాంగ్రెస్ 24, ఏఐఎంఐఎం 8, ఎన్సీపీ (అజిత్ పవార్) 3, సమాజ్ వాద్ పార్టీ 2 స్థానాలను దక్కించుకున్నాయి. అయితే బిజెపి పైచేయి సాధించడంతో ఇప్పుడు మేయర్ కోసం పట్టుపట్టింది.

## ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్ర

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం కోటపోలూరు పంచాయతీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి రచ్చబండ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిన మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం చట్టాన్ని బిజెపి ప్రభుత్వం నీరుగారుస్తుందని,పేదల కడుపు కొట్టేందుకే పథకం పేరు మార్చి 125 రోజులు పెంచుతున్నట్లు బూటకపు మాటలు చెబుతున్నారని తెలిపారు. 8 గంటల ఉన్న పనిని 12 గంటలు చేశారని, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం,కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తామని చెప్పడం పేద ప్రజలకు ద్రోహం చేసినట్లు కాదా అని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చిన అనేక సంక్షేమ పథకాలు భారతదేశంలోని అన్ని రాష్ట్రాలు ఆచరణలో పెట్టాయని తెలిపారు.గ్రామాలలో గుడులు, బడులు లేకపోయినా బెల్ట్ షాపులు మాత్రం అధికంగా ఉన్నాయని,రాష్ట్రంలో రహదారులు అధ్వానంగా తయారయ్యాయని,రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ అనారోగ్యంతో ఉందని తెలిపారు.మళ్లీ మన అందరి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అటు దేశం అభివద్ధి పథంలో దూసుకుపోతుందని వైయస్ షర్మిల తెలియజేశారు.

## ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు కెసిఆర్పై చర్యలు తీసుకుంటే అడ్డుకున్నదెవరు

### - రేవంత్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

మాజీ సీఎం కేసీఆర్పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.

## ఔటర్ బయట వరకు హైడ్రాను విస్తరించాలి ఫోన్ఇన్ కార్యక్రమంలో పలువురు వినతి

ప్రభుత్వ స్థలాలు, నీటి వనరుల పరిరక్షణ కోసం హైడ్రా పరిధిని ఔటర్ రింగురోడ్డు బయట కూడా విస్తరించాలని పలువురు హైడ్రా కమిషనర్ రంగనాథ్ను కోరారు. హైడ్రా కార్యాలయంలో తొలిసారి నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమానికి గంట వ్యవధిలో 36 మంది ఫోన్ చేసి భూ ఆక్రమణలు, నీటి వనరులు కలుషితమవుతున్న తీరును వివరించారు. భూ ఆక్రమణదారులను ఉపేక్షించవద్దని హైడ్రాను కోరారు. తమ ప్రాంతాల్లో ఉన్న చెరువుల్లో మురుగు చేరుతోందని, దుర్గంధభరిత వాతావరణంలో అవస్థలు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. పార్కులు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలు కబ్జాకు గురి అవుతున్నాయని, ఫుట్పాత్లు ఆక్రమించి నడక దారి లేకుండా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దుండిగల్ మున్సిపాలిటీలోని గాగిలాపూర్లో రహదారులను ఆక్రమించి ప్లాట్లు చేసి అమ్ముకుంటున్నారని తెలిపారు. ప్రగతినగర్ వద్ద ఓ పార్కులో ఆలయం నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని, నాగిరెడ్డి కుంటలోకి మురుగు చేరకుండా చేపట్టిన డైవర్షన్ కాలువ నిర్మాణ పనులు ఆగిపోయాయని, మాదాపూర్లోని సున్నం చెరువు వద్ద పేరుకు వంద అడుగుల రహదారి ఉన్నా.. మొత్తం నీటి ట్యాంకర్లతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని ఆయా ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన హైడ్రా కమిషనర్.. వారం వ్యవధిలో సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొదటి విడత 6 చెరువులను అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే 14 చెరువులను అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు చెప్పారు.

# ”ఇటు విద్య.. అటు క్రీడలు.. రెండింటిలోనూ ఇండియన్ హెడ్స్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటుతుండటం గర్వకారణం.” -

- చదరంగంలో 'ఇండియన్ హెడ్స్' చిన్నారుల చతురత!
- ఘనంగా ముగిసిన చెస్ టోర్నమెంట్..
- మేధస్సుకు పదును పెట్టిన విద్యార్థులు
- ప్రతిభకు కేరాఫ్ అడ్రస్‌గా పాఠశాల: ఎంఈఓ మనోహర్ ప్రశంసలు
- విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రీడలు దోహదం: ఛైర్మన్ భువనేశ్వర్.
- చదరంగంతో మేధోశక్తి పెంపు: చెస్ మాస్టర్ వానరాశి జగన్.
- విజేతలకు ఘనంగా బహుమతుల ప్రధానం.

**(95న్యూస్)8ఫిబ్రవరి షాద్ నగర్**
విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ఇండియన్ హెడ్స్ పాఠశాల మరోసారి తన



ప్రత్యేకతను చాటుకుంది. పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'చదరంగం (చెస్) టోర్నమెంట్' విద్యార్థుల్లో దాగి ఉన్న మేధస్సును వెలికితీసే వేదికగా నిలిచింది.

**హోరాహోరీగా సాగిన పోటీలు**
పాఠశాల ప్రిన్సిపాల్ సునీత అధ్యక్షతన జరిగిన ఈ పోటీల్లో అండర్-8 నుంచి అండర్-16 విభాగాల్లో దాదాపు 120 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి మ్యాచ్‌లోనూ చిన్నారులు తమ వ్యూహాత్మక ఆలోచనలతో, ఏకాగ్రతతో తలపడి అందరినీ ఆశ్చర్యపరిచారు.

**ప్రముఖుల ప్రశంసలు**
చదరంగం వంటి మేధో క్రీడలు విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి, సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని కొనియాడారు.



పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ విశ్వేశ్వర్ మాట్లాడుతూ.. “విద్యార్థుల భవిష్యత్తు బలపడాలంటే చదువుతో పాటు క్రీడలు కూడా అవసరమని, అందుకే ఈ టోర్నమెంట్‌ను నిర్వహించాం” అని తెలిపారు. చెస్ మాస్టర్ వానరాశి జగన్ మాట్లాడుతూ.. పిల్లల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి తల్లిదండ్రులు కూడా వారిని ప్రోత్సహించాలని సూచించారు.
పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు పాఠశాల నిర్వాహకులు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ భువనేశ్వర్, ద్రాక్షాయణి, మేనేజింగ్ డైరెక్టర్లు సజ్జల మహేశ్వర్, విశ్వేశ్వర్, జగదీశ్వర్, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ప్రగతికి 'హస్తం' అండ 17వ వార్డులో కాంగ్రెస్ జోరు!

- నజీయా బేగంను భారీ మెజార్టీతో గెలిపించండి: మాజీ జెడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి పిలుపు

**షాద్‌నగర్/95న్యూస్/ఫిబ్రవరి 8/ 2026**
మున్సిపల్ ఎన్నికల ప్రచార పర్వంలో కాంగ్రెస్ పార్టీ తన జోరును పెంచింది. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నజీయా బేగం సర్వర్ పాషా విజయాన్ని కాంక్షిస్తూ. కేశంపేట మండలం మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.

**ఇంటింటికీ కాంగ్రెస్.. అభివృద్ధికి భరోసా!**
వార్డులోని ప్రతి గల్లీలో, ప్రతి ఇంటికీ వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు.. పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఎమ్మెల్యే శంకర్ అన్న నాయకత్వంలో షాద్‌నగర్ నియోజకవర్గం ఇప్పటికే ప్రగతి పథంలో దూసుకుపోతోందని, అదే అభివృద్ధి



వార్డుల్లోనూ కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలని విశాల శ్రవణ్ రెడ్డి ఓటర్లను కోరారు.

**ఈ సందర్భంగా విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ..**
ప్రజల విశ్వాసమే బలం: కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, వారి నమ్మకాన్ని వమ్ము చేయబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అనసూయమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు నుస్రత్, అలియా సుల్తానా తమ గళాన్ని వినిపించారు. మహిళల



సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరిస్తూ, 17వ వార్డు అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు.
మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరేయడమే లక్ష్యంగా సాగుతున్న ఈ ప్రచారంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నార

# మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న చేగుంట ఏఎంసి ఛైర్మన్,డైరెక్టర్ లు

**95న్యూస్ చేగుంట ప్రతినిధి ఫిబ్రవరి 8,**
.దుబ్బాక లో మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి వివేక్ వెంకటస్వామి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి, హెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగల్ రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ తో కలిసి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నన్ని రోజులు ఆ పార్టీ నాయకులు అవినీతికి పాల్పడడం తప్ప



అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కెసిఆర్ ఇంట్లో దోచుకున్న డబ్బుల వాటాల విషయంలో పంచాయతీ నడుస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపాలిటీలోని ఓటర్లు ఆలోచించి బిఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థులకు ఓటుతో గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,చైర్మన్ వెంగల్ రావు, డైరెక్టర్ లు మెహమ్మద్ ముజామిల్, స్టాలిన్ నర్సిములు, ఆంజనేయులు, బల్ రెడ్డి, ఫకీర్ నాయక్, వినోద్, నాయకులు అయిత పరంజ్యోతి, చౌదరి శ్రీనివాస్,బోల ప్రశాంత్,కన్యారం సతీష్, ఎర్రం రవీందర్, సిద్దిరాములు, తదితరులు పాల్గొన్నారు.

# తపస్ మెదక్ జిల్లా నూతన కమిటీలో చేగుంట మండల ఉపాధ్యాయులు

**95న్యూస్ చేగుంట ప్రతినిధి ఫిబ్రవరి 8**
తపస్ నూతన మెదక్ జిల్లా కార్యవర్గ కమిటీ ఎన్నిక ఏడుపాయలలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి చేగుంట మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షురాలుగా బాలిశెట్టి రేఖ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట), జిల్లా కార్యవర్గ సభ్యులుగా పట్లూరి యాదగిరి (ఎంపీపీఎస్ బాయ్స్ చేగుంట), జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనర్ గా దేశపతి కృష్ణమూర్తి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డిపల్లి), జిల్లా సేవా విభాగం కన్వీనర్ గా శీలం మల్లారెడ్డి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోనాల), జిల్లా కార్యదర్శిగా సి . వి. సుమతి (ఎంపీపీఎస్ రెడ్డిపల్లి), జిల్లా మహిళా విభాగం



ఉపాధ్యక్షురాలుగా బి. మంజులత (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్కరాజుపేట్), హమారా విద్యాలయ హమారా తీర్ పర్యావరణ కో కన్వీనర్ గా పి. ప్రభాకర్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డిపల్లి) ఎన్నికైనట్లు తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం జాల సిద్దు తెలిపారు. ఎన్నికైన సభ్యులు సంఘ అభివృద్ధికి, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్, చేగుంట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్ తంగేళ్లపల్లి కృష్ణమూర్తి, తపస్ చేగుంట శాఖ మరియు పలువురు అభినందనలు తెలియజేశారు.

## 13వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ఇంటింట ప్రచారం

**95 న్యూస్ పరిగి:**
పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సమీనా మీర్ తాహేర్ అలీకి మద్దతుగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సతీమణి కొప్పుల ప్రతిమారెడ్డి ప్రచారంలో పాల్గొని ఇంటింటా జోరుగా ప్రచారం



నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ...మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ నుండి ప్రజలు మాకు భ్రమరతం పడుతున్నారని అన్నారు.ప్రతి ఇంటా ప్రచారంలో మాకు మంచి ఆదరణ లభించింది అని తెలిపారు.13 వార్డు సమస్యలతో పాటు ఇతర ఏ సమస్యలు ఉన్న ముందుండి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ నుండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 8వ వార్డులో ఎమ్మెల్యే విస్తృత ఎన్నికల ప్రచారం

**95 న్యూస్ పరిగి**
మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థి



హాబీబున్నిసా బేగం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మున్సిపల్ చైర్ పర్సన్ గా గెలిస్తే పరిగి మున్సిపాలిటీ మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## ఐదో వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**95 న్యూస్ పరిగి**
పరిగి మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షాహేదా బేగం తరపున మద్దతుగా ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి చేయ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు.కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి పార్థసారథి, డిసిసి ఉపాధ్యక్షులు లాలు కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అక్బర్, పాలాది శ్రీనివాస్ గుప్తా, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## 2వ వార్డ్ లో జోరుగా BRS ఎన్నికల ప్రచారం

**పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



**95 న్యూస్ పరిగి**
పరిగి మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 2వ వార్డు అభ్యర్థి తుమ్మల శ్రీశైలం తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.రానున్న పరిగి మున్సిపల్ ఎన్నికల్లోBRS పార్టీ జెండా పరిగిలో ఎగురబోతుంది అని ప్రజలను ఎవరు ఎన్ని ప్రలోబాలు గురి చేసిన BRS పార్టీ గెలుపు ఖాయం అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తెలిపారు. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీల పేరుతో ఉద్యోగస్తులను, ౼జ కార్మికులను, ఆటో డ్రైవర్లను, రైతులను, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి గద్దె ఎక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల బతుకులు కనిపించడం లేదు అని మహేష్ రెడ్డి తెలిపారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి తగ్గిన బుద్ధి చెప్తారు అని మహేష్ రెడ్డి తెలిపారు.

## గడప గడపకి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మహేష్ రెడ్డి

**95 న్యూస్ పరిగి**
8వ వార్డు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.BRS పార్టీ బలపరిచిన 8వ వార్డు అభ్యర్థి బి.హరిప్రియ ప్రవీణ్ రెడ్డికి మద్దతుగా ప్రచారంలో



పాల్గొన్నారు.కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించి పరిగిలో ప్రజల పక్షాన పోరాడే వ్యక్తిని ప్రజల తరుపున నిలిచే గొంతుగా BRS అభ్యర్థి హరిప్రియ ప్రవీణ్ రెడ్డి అని రెడ్డి తెలిపారు.BRS పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త తమ తమ వ్యూహాలు రచించాలని ,గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నమ్మి మోసపోయాం అని కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు వివరిస్తూ పరిగి మున్సిపల్ 8వ వార్డు అభ్యర్థి హరిప్రియ ప్రవీణ్ రెడ్డి కారు గుర్తుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించగలరని ఓటర్లను కోరారు.

## సుల్తాన్ పూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అనిల్ రెడ్డి

**95 న్యూస్ పరిగి**
పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి తుమ్మల బావి సునీత శశాంక్ రెడ్డి తరపున మద్దతుగా ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ



సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి తుమ్మల బావి సునీత శశాంక్ రెడ్డి ని అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎలాంటి పొరపాట్లు లేకుండా మున్సిపల్ పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**





2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని మంచిర్యా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఎస్.ఎం. ఫంక్షన్ హాల్ లో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరుగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిసిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని, పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని సందర్శించి నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్కరు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి సందర్శించి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. సి.సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కాలనిలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు -- బాలు చౌహాన్ గెలుపే లక్ష్యం





మహబూబాబాద్ మునిసిపల్ 17వ వార్డు పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ కాలనిలో కాంగ్రెస్ పార్టీలో చేరికల కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఓరుగంటి కృష్ణ, దేవరాజ్, మన్యం గోపి, చిన్న, విజయ్, మరియమ్మ, మన్యం రత్న కుమారి, మన్యం శాంతి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికల కార్యక్రమాన్ని జెన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, కాంగ్రెస్ అభ్యర్థి మూడ్ బాలు చౌహాన్ గెలుపు కోసం ప్రతినబూనుతూ నూతన సభ్యులను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలు చౌహాన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పట్టించుకునే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, 17వ వార్డులో సమగ్ర అభివృద్ధి, ప్రతి కాలనీకి మౌలిక వసతులే తన లక్ష్యమని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ జెండాను విజయం దిశగా తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి, గార్లపాటి వెంకట్ రెడ్డి, లింగాల వీరభద్రం, నాసర్ల లింగన్న, బండారు చిరంజీవి, ఆనంతుల రాజమ్మ, నవీన్, పుణ్యపూర్తి వీరయ్య, జరిపోతుల రంగన్న తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ చేరికలతో బాబు జగ్జీవన్ రామ్ కాలనిలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగిందని, రానున్న ఎన్నికల్లో మూడ్ బాలు చౌహాన్ గెలుపుకు ఇది బలమైన సంకేతమని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు అభిప్రాయపడ్డాయి.

# పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**





2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరుగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిసిన తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ రోజున ఓటింగ్ సంబంధిత ప్రతి నమూనాను పూర్తిగా నింపాలని, పోలింగ్ నిర్వహణ ప్రక్రియలో పొరపాట్లకు తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపులి సంచారం తో ఆందోళనలో జనం

**అప్రమత్తంగా ఉండాలని అధికారుల ఆదేశం గ్రామాల్లో దండోరాలు**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలో పెద్దపులి సంచారం జరుగుతుందన్న సమాచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సిద్దిపేట జిల్లా దూల్మిట్ట నంగునూరు తదితర ప్రాంతాలలో పెద్దపులి సంచరించి కోహెడ మండలం ఆరేపల్లి వైపు పరుగులు తీసిన దృశ్యాలు డ్రోన్ కెమెరాలో రికార్డు కావడం ప్రసార మాధ్యమాల ద్వారా వైరల్ కావడంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు. ఆదివారం ఆరేపల్లి గ్రామంలో చంద్రనాయక్ తండాలో మాలోత్ రమేష్ పొలం వద్ద పెద్దపులి అడుగుజాడలను గుర్తించారు. అటవీ శాఖ అధికారులు వాటిని ధ్రువీకరించి పులి వేటలో పడ్డారు. అయితే ప్రస్తుతం కోహెడ మండలం గుండారెడ్డిపల్లి కూరెళ్ళ బస్వాపూర్ తదితర ప్రాంతాల్లోని గుట్టల ప్రాంతంలో సంచరిస్తుందని అనుమానిస్తున్నారు. వ్యవసాయ పొలాల వద్ద పశువులను కట్టివేయవద్దని, రాత్రి వేళల్లో ఒంటరిగా బయట తిరగరాదంటూ గ్రామాల్లో అధికారులు దండోరా వేయిస్తున్నారు. మండల రెవెన్యూ తహసిల్దార్ చంద్రశేఖర్, ఎస్సై అభిలాష్ ప్రజల అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేశారు. పెద్దపులి కనిపించిన వెంటనే తమకు తగిన సమాచారం అందించాలని ఎస్సై అభిలాష్ ప్రజలను కోరారు. అటవీశాఖ అధికారులు సహితం ఈ ప్రాంతాల్లో గాలింపు చర్యలు మొదలుపెట్టారు. ఎప్పుడు లేని విధంగా పెద్దపల్లి సంచారం ఉందని తెలియడంతో ఈ ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ భయాందోళనలోనున్నారు.

# దుబాయ్ లో కంచర్ల యువకుడు మృతి



రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామానికి చెందిన వరికుప్పల రాకేష్ 24 ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు రాకేష్ గత ఏడాది కిందట ఉపాధి నిమిత్తం గల్ఫ్ బాట పట్టాడు వెళ్లిన సంవత్సరానికి ఇంటి నిర్మాణం చేపట్టాడు అప్పు తీసుకొచ్చి ఇల్లు కట్టడంతో అప్పులు తీర్చలేక ఏం చేయాలో అర్థం కాక మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య కు పాల్పడ్డాడు బి ఆర్ ఎస్ సిరిసిల్ల ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా మృతదేహాన్ని స్వదేశానికి రప్పించే ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు ప్రభుత్వం తన కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు

## డ్రైన్ బాక్స్ నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ సునీత



గౌతమ్ నగర్ డివిజన్ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నానని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పేర్కొన్నారు. గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ మూడు కమాన్ల వద్ద 42 లక్షల రూపాయలతో డ్రైన్ బాక్స్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గత ఐదు సంవత్సరాల కాలంగా అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు కార్యక్రమంలో అధికారులు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## అండర్--23 ఉమెన్స్ వన్డే జట్టుకు వైష్ణవి రత్న ఎంపిక.



నాగపూర్‌లో జరిగే బీసీసీఐ ప్రాక్టీస్ మ్యాచులకు ప్రాతినిధ్యం. పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వైష్ణవ రత్న ఇంటర్ ద్వితీయ సంవత్సరం. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలోఎర్పాటు చేసిన హైదరాబాద్ అండర్--23 మహిళల వన్డే క్రికెట్ జట్టుకు వైష్ణవి రత్న ఎంపికైనట్లు హెచ్‌సీఏ అధికారులు ఆదివారం తెలిపారు. భారత క్రికెట్ నియంత్రణ మండలి (దీజజ×) ఆధ్వర్యంలో నాగపూర్‌లో నిర్వహించనున్న ప్రాక్టీస్ మ్యాచ్‌ల కోసంహైదరాబాద్ జట్టు ఈ నెల 11 నుండి 17 తేదీ వరకు

వన్డే మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌లలో హైదరాబాద్ జట్టు ముంబై, విదర్భ, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ జట్లతో తలపడనుంది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్‌లకు వైష్ణవి రత్న ఎంపిక కావడం పట్ల క్రికెట్ వర్గాలు,క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లు నాగపూర్ లో నిర్వహించనున్నట్లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వెల్లడించింది. వైష్ణవిరత్న పినపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఉన్నది.

# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా :

**నస్కల్ బిజెపి అభ్యర్థులు**

**95 న్యూస్ పరిగి**



పరిగి మున్సిపాలిటీ పరిధిలోని నస్కల్ గ్రామంలో మొదటి వార్డు, తొమ్మిదవ వార్డులో బిజెపి అభ్యర్థులు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి బిజెపి అభ్యర్థి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి 1వ వార్డు కోస్గి మాధవి మల్లేష్, 9వ వార్డు అక్షయ సాయి లకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నస్కల్ గ్రామ ఓటర్లు ఆశీర్వదించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో గ్రామంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, బిజెపి అభ్యర్థులు విజయం సాధిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసుల శ్రీనివాస్, బిజెపి నాయకులు కాసుల వెంకటయ్య, దస్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నస్కల్ 9వార్డులో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**95 న్యూస్ పరిగి**





పరిగి మున్సిపాలిటీ పరిధిలోని నస్కల్ గ్రామం తొమ్మిదో వార్డులో కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మీ చంద్రయ్య ఆధ్వర్యంలో 20 మంది బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పాత, కొత్త అనే లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులంతా ఐకమత్యంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, అధికార పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని ఓటర్లు గమనించి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధాంతి పార్థసారథి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ఆనంద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శశికళ, కాంగ్రెస్ నాయకులు ప్రేమ్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పిచర్ల లో కన్నుల పండుగుగా జరిగిన వీరబ్రహ్మేంద్రుడి తిరునాళ్ళ మహోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

పల్నాడు జిల్లా కారంపూడి మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి వార్షిక తిరునాళ్ళ మహోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వేడుకలు కన్నులు పండుగగా జరిగాయి. ఈ ఉత్సవాలకు మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి కి గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు. ఉత్సవాలలో భాగంగా సాంప్రదాయబద్ధంగా





నిర్వహించిన గ్రామోత్సవంలో ఆయన పాల్గొన్నారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్ఛరణలు నడుమ పురవీధుల్లో గ్రామోత్సవం సాగింది. అనంతరం ఆలయంలో కొలువు తీరిన స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా నిర్వహించే తిరునాళ్ళ మహోత్సవంలో అందరూ పాల్గొని, వేడుకగా నిర్వహించడం ఆనందదాయకంగా ఉందని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కృపతో నియోజకవర్గం పాడి, పంటలతో, ప్రాంతాల అభివృద్ధితో, సంక్షేమం దిశగా పయనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్‌గా శ్రీ లక్ష్మోజీ ఎన్నిక

బీచ్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గాయత్రీ విద్యా పరిషత్ (మీదీ) ఆవరణలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బొట్టా వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కార్యదర్శి శ్రీ దండు నాగేశ్వరరావు మాట్లాడుతూ, వయసు పెరిగే కొద్దీ సీనియర్ సిటిజన్లు శారీరక దృఢత్వం కోసం, మానసిక ఉల్లాసం కోసం క్రీడల్లో పాల్గొనడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం శ్రీ సిహెచ్. శ్రీరామమూర్తి సభ్యులకు పలు ఆరోగ్య



సూత్రాలను వివరించారు. నిత్య జీవితంలో యోగా మరియు వ్యాయామం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, వృద్ధాప్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అసోసియేషన్‌లో క్రీడలను ప్రోత్సహించడానికి మరియు సభ్యుల మధ్య సత్సంబంధాలను పెంపొందించడానికి శ్రీ లక్ష్మోజీ గారిని 'స్పోర్ట్స్ కోఆర్డినేటర్'గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నియామకం పట్ల సభ్యులందరూ హర్షం వ్యక్తం చేశారు. సభ్యుల ఉత్సాహాన్ని పెంపొందించేందుకు త్వరలోనే అసోసియేషన్ సభ్యుల మధ్య వివిధ క్రీడా పోటీలు నిర్వహించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన ప్రణాళికను నూతన కోఆర్డినేటర్ శ్రీ లక్ష్మోజీ పర్యవేక్షిస్తారని కార్యదర్శి దండు నాగేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు హిందూ ధర్మాన్ని కాపాడాలి ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.

ఒక పథకం ప్రకారం జరుగుతున్న హిందూ ధర్మ వ్యతిరేక ప్రచారాన్ని ప్రతి హిందువు అడ్డుకోవాలని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. పెంటపాడు మండలం అలంపురం గ్రామంలో శ్రీ వెంకటరమణ చారిటబుల్ సేవా ట్రస్ట్ అధ్యక్షులు కొలనువాడ పెద్ద కృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన భూశాంతి మహా యజ్ఞం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో హిందూధర్మ వ్యతిరేక ప్రచారం తీవ్రంగా జరుగుతుందని, హిందూ ధర్మాన్ని నాశనం చేయాలనే కుట్రలను అడ్డుకోవాలని అన్నారు. 2040 నాటికి దేశంలో హిందువులు రెండో స్థానానికి చేరే పరిస్థితి ఏర్పడిందని గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. ఈ విషయం గురించి ప్రతి హిందువు ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆయన కోరారు. తాను అన్ని మతాలను గౌరవిస్తానని, హిందూ ధర్మానికి వ్యతిరేకంగా జరిగే కుట్రలను మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తానని అన్నారు. ఒక బస్సు డ్రైవర్



కొడుకుగా సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతోనే ఎమ్మెల్యేనయ్యానని తెలిపారు. ఇది హిందూ ధర్మాన్ని అనుసరించటం వల్లే సాధ్యం మైందని ఎమ్మెల్యే సాక్ష్యం చెప్పారు. హిందూ ధర్మాన్ని అనుసరించడం వల్ల చేకూరిన ఫలితాలను గురించి సాక్ష్యం చెప్పాలని అది ప్రతి హిందువు బాధ్యతగా నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలంపురంలో కొలనువాడ పెద్ద కృష్ణంరాజు చేస్తున్న ఈ సేవా యజ్ఞంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. పెద్ద కృష్ణంరాజు సేవలు అసాధారణమైనవని



ఆయన మన నియోజకవర్గంలో ఉండటం గర్వకారణమని ఎమ్మెల్యే అన్నారు. సుమారు 50 కోట్ల రూపాయల వ్యయం తో పేదలకు ఉచిత వైద్య సేవలు అందించే విధంగా ఆసుపత్రి నిర్మించడం గొప్ప విషయమని అన్నారు. ఈ ప్రాంగణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం,వృద్ధులు, ఆనాధల సేవ, అన్నదానం తదితర నిర్మాణాలు చేపట్టిన శ్రీ వెంకటరమణ సేవా ట్రస్ట్ వారిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పీఠాధిపతులు,స్వామీజీలు, వేద పండితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు ఆలయాలకు 7 లక్షల రూపాయలు విరాళం అందించిన కంబాల శ్రీనివాస్

మండలంలోని పలు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు శనివారం భారీ ఆర్థిక సాయం అందించారు. గతంలో తాను ప్రకటించిన విధంగా ఏడు దేవాలయాల అభివృద్ధికి లక్ష రూపాయల చొప్పున మొత్తం 7 లక్షల రూపాయల విరాళాలను ఆయా ఆలయ కమిటీలకు అందజేశారు. సింగవరం దుర్గమ్మ కాలనీ కోదండ రామాలయం, లంకూరు ద్వాదశ జ్యోతిర్లింగాల ఆలయం (రేకుల షెడ్ నిర్మాణం),లంకూరు ఏటిగట్టు శ్రీకృష్ణ ఆలయం, సీతానగరం మార్కెట్ యార్డ్ ఆంజనేయ స్వామి విగ్రహం, రఘుదేవాపురం ఆంజనేయ స్వామి ఆలయం,



లంకాలమ్మ ఆలయం,
రవీంద్రనాథ్ కాలనీ రామాలయం ఆలయాలకు ప్రకటించిన విధంగా చెక్కులను నేరుగా అందించారు. ఆధ్యాత్మిక సేవే కాకుండా, క్యాన్సర్‌తో బాధపడుతున్న సింగవరం కాలనీకి



చెందిన పురంశెట్టి సత్యనారాయణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 5 వేల ఆర్థిక సాయం అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, గ్రామస్తులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగును అందజేసిన రిటైర్డ్ టీచర్

### రిటైర్డ్ టీచర్ నిజాయితీ ని ప్రశంసించిన స్థానిక వాస్తవ్యులు

జమ్మికుంట పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ పుల్లూరి చంద్రశేఖర్ కు ఇటీవల జరిగిన మేడారం మహా జాతరలో దొరికిన దంపతుల హ్యాండ్ బ్యాగు ను వారి కి అందజేయడం జరిగింది. వివరాల్లోకి వెళ్లితేదొరికిన బ్యాగులో అడ్రస్సు (చిరునామా) చీటీలు ఉండడంతో సదరు బ్యాగు కమలాపూర్ మండలంలోని వేముల సురేష్ కు సంబంధించిన వివరాలు ఉండడంతో వారికి అందజేశారు. ఈ సందర్భంగా పుల్లూరి చంద్రశేకర్ (రిటైర్డ్ టీచర్)



జమ్మికుంటలో మాట్లాడుతూమహా సముద్రంగా, చరిత్రను మిన్నంటిన మేడారం మహా జాతరలో దొరికిన బ్యాగును సదరు దంపతులకు అందజేశాను అని మీడియా కు తెలిపారు. మేడారంలో దొరికిన బ్యాగు నుకమలాపూర్ మండలం లోని అంబాల వాస్తవ్యులు సురేష్ సహస్ర దంపతుల కు అందజేసి ఆదర్శంగా నిలిచారు. ఈ విషయం హుజురాబాద్ నియోజకవర్గం లో మరియు ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలలో చర్చినీయాంశంగా మారింది. పలువురు మేధావి వర్గాలు, సామాజిక కార్యకర్తలు, మహిళా సంఘాలు, యువతీ, యువకులు, గ్రాడ్యుయేట్స్ తదితరులు ఆ రిటైర్డ్ టీచర్ యొక్క నిజాయితీని ప్రశంసించారు. విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తూ ఉండడం విశేషం.

### కిలారి వెంకట రోశయ్య నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన గంధం మల్లయ్య

పొన్నూరు మాజీ ఎమ్మెల్యే, జనసేన నాయకుడు కిలారి వెంకట రోశయ్య ను పల్నాడు జిల్లా అధ్యక్షుడిగా ఆ పార్టీ అధిష్టానం నియామకం పట్ల పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు గంధం మల్లయ్య హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ... పల్నాడులో పార్టీ వ్యవహారాలను చక్కబెట్టి పార్టీని బలోపేతం చేయాలని ఆకాంక్షిం చారు. తాను అన్ని విధాలుగా ఆయనకు సహకరిస్తానని తెలిపారు.



## "ఘనంగా వడ్డే రఘురాం నాయుడు ఆధ్వర్యంలో గొర్రెల శ్రీను పుట్టినరోజు వేడుకలు"



తాడేపల్లిగూడెం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, మాజీ కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొర్రెల శ్రీను పుట్టినరోజు వేడుకలు వైసీపీ ఇన్చార్జ్ వడ్డే రఘురాం నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పడాలలో ఉన్న జీవన సంధ్య వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ చేసి వృద్ధుల మధ్య పుట్టినరోజు వేడుకలు జరిగాయి. అనంతరం వృద్ధులకు పండ్లు మరియు బ్రెడ్ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సీపీ నాయకులు మాకినీడి సతీష్. వింజమూరు శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీనన్న మరెన్నో



పుట్టినరోజులు జరుపుకొని పేదలకు మరింత సేవ చేయాలని రానున్న రోజుల్లో మంచి పదవి వరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కైగాల శ్రీనివాస్, గొర్రెల మోహన్, కిరణ్ కుమార్ రెడ్డి, గోకా వెంకటేశ్వరరావు, గొర్రెల కృష్ణ వైఎస్ఆర్సిపి నాయకులు అభిమానులు గొర్రెల శ్రీను యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భాను సప్తమి వేడుకలు



సీతానగరం మండలం ముగ్గుళ్ళ గ్రామం నందు ఆదివారం భాను సప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాఘమాసం సూర్య భగవానుడికి



ప్రీతికరమైనందున, అందులోనూ సప్తమి తిథి కలిసి రావడంతో గ్రామంలోని కుమ్మరి రేవు వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయం నందు సూర్య ఆరాధన మరియు సూర్య హోమమును ఆరాధ్యుల సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్వయంగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన చల్లా రాజారత్నం

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ఆత్మకూరు దళితులకు నాడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు.. ఆనాడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన దాడుల్లో ఆర్థికంగా నష్టపోయిన 115 మంది దళితులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున మొత్తం రూ. కోటి,15 లక్షల రూపాయల నగదు చెక్కులను వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాచర్ల నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి మాచర్ల నియోజకవర్గ అధికార ప్రతినిధి చల్లా రాజారత్నం ధన్యవాదాలు తెలియజేశారు. చల్లా



రాజారత్నం,మాచర్ల నియోజకవర్గ టీడీపీ అధికార ప్రతినిధి.

## విద్యాంజలి అవగాహనపై ఒక్కరోజు శిక్షణ తరగతులు

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గంలో విద్యాంజలి కార్యక్రమం అవగాహనపై ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించినట్లు శిక్షణ తరగతుల మండల రిసోర్స్ పర్సన్‌లు ఉప్పే మహా లక్ష్మయ్య ,వి మూర్తి, వీర్రాజు తెలిపారు, పోలవరం మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఎల్ సత్యనారాయణ, ఎంఈఓ 2 వి ఎస్ ఎన్ మూర్తి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. పేద విద్యార్థుల్లో విజ్ఞానం,వికాసాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన 'విద్యాంజలి 2.0' పథకం



ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారని తెలియజేశారు.

## ఇంటింట ప్రచారం లో పాల్గొన మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

ఈ రోజు శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి మాకు ఇచ్చిన బాధ్యత మేడ్చల్ నియోజికావర్గం అలియాబాద్ మున్సిపల్ లో తొమ్మిది వ వార్డు బి ఆర్ ఎస్ అభ్యర్థి యమునా శ్యామ్ కి మద్దతుగా ప్రతి ఇంటింటికి ప్రచారం లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు. డోలి రమేష్,తుపాకుల జనార్ధన్,కోటేశ్వర,శ్రీధర్ గౌడ్,రాజకుమార్,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారని
నిరుగొండ జగదీష్ గౌడ్ మల్కాజిగిరి మాజి కార్పొరేటర్ తెలియజేశారు



# మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

- అధికారులు, సిబ్బందికి శిక్షణ పూర్తి
- పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్
- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఎన్నికలకు సంబంధించి అధికారులు, సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తి చేశామని తెలిపారు.

### ప్రణాళిక ప్రకారం ముందుకు..

మున్సిపల్ ఎన్నికల కోడ్ విడుదల అయిన వెంటనే ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పక్కా ప్రణాళిక ప్రకారం అధికారులు సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించి, పూర్తి చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పక్కాగా చేసేలా ప్లాన్ రూపొందించారు. సిరిసిల్ల, వేములవాడ లోని సినారె కళామందిరాల్లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ అండ్ కౌంటింగ్ కేంద్రాల్లో ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.



అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. సిరిసిల్ల, వేములవాడలోని స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ చెక్ పోస్టులను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పలుమార్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

### పీపీటీ ద్వారా శిక్షణ

ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే అలాగే సర్వీస్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. సిరిసిల్ల, వేములవాడలోని మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి.. కావలసిన ఫారాలను అందుబాటులో ఉంచి ఓటు హక్కు వినియోగించుకునేలా సౌకర్యాలు కల్పించారు. ఇప్పటికే అన్ని పోలింగ్ కేంద్రాలను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించి,దివ్యాంగులకు ర్యాంపు, అధికారులు, సిబ్బందికి కనీస వసతులు కల్పించేలా ఆదేశాలు ఇచ్చారు.

### 67 వార్డులు.. లక్ష 20వేలకు పైగా ఓటర్లు..

జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయి. మొత్తం కలిసి 67 వార్డులు ఉన్నాయి. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రెండు మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 283 (సిరిసిల్ల 170, వేములవాడ 113) మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు ఉన్నారు.మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారు. రెండు మున్సిపాలిటీలో కలిపి 1,22,836 మొత్తం ఓటర్లు ఉన్నారు.

### ఎన్నికల అధికారులు..

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్అధికారులు 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో కలిపి జోనల్ ఆఫీసర్స్ 21, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు 4, స్టాటిక్ సర్వేలెన్స్ టీమ్ లు 12 ఏర్పాటు చేశారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని నియమించారు. రెండు మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మందిని నియమించారు. ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేసారు.

### అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిపి 400, వేములవాడ మున్సిపల్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది కలిపి 300.. మొత్తం 700 మందిని నియమించారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు.

### ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా..

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫొటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా...

## పనులు చేసే ప్రభుత్వం కావాలా..? అభివృద్ధి నిరోధకులు కావాలా..? -- ప్రణవ్ బాబు

**– జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం**









జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని మరింత ఉధృతం చేసింది. అభివృద్ధే ధ్యేయంగా ప్రజల్లోకి వెళ్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా దూసుకుపోతోంది. ఈ క్రమంలో జమ్మికుంట పట్టణంలోని 25, 26, 27, 28, 12, 22, 23, 24, 7 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.
ఈ ప్రచార కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి సిఎన్ రెడ్డి, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబు పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అనంతరం నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో వారు కీలక వ్యాఖ్యలు చేశారు.
ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ..
"ప్రజలకు నిజంగా పనులు చేసే ప్రభుత్వం కావాలా..? లేక అభివృద్ధి నిరోధక శక్తులా..? అనే విషయం ఈ ఎన్నికల్లో ప్రజలే తేల్చాలి. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణానికి చేసింది శూన్యం. వీధుల్లో తిరుగుతుంటే ప్రతి చోట సమస్యలే కనిపిస్తున్నాయి. డ్రైనేజ్‌లు దుర్గంధంగా మారాయి, సీసీ రోడ్లు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు" అని అన్నారు.
ఇక్కడున్న ఎమ్మెల్యేకు సోషల్ మీడియాలో హైప్ తప్ప, ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేదని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి, ఎంపీగా బండి సంజయ్ ఉన్నప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గానికి గణనీయమైన నిధులు తీసుకురాలేకపోయారని ఆరోపించారు.
"అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు లేదు. ప్రజల అవసరాలను పట్టించుకోకుండా, రాజకీయ లాభాలకే పరిమితమయ్యారు" అని మండిపడ్డారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు.
200 యూనిట్ల ఉచిత విద్యుత్,
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,
ఇందిరమ్మ ఇళ్లు,
కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలు అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు.
"బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇవన్నీ గతంలో ఎందుకు చేయలేకపోయారు?" అని ప్రశ్నించారు.
రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే జమ్మికుంట పట్టణ అభివృద్ధికి కావాల్సిన అన్ని నిధులు తీసుకొస్తామని, ప్రతి వార్డులో డ్రైనేజ్ సమస్యలు, సీసీ రోడ్లు, మౌలిక వసతుల కొరతను పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి కోసం తాము పూర్తిగా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, వార్డ్ ఇంచార్జీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని విజయవంతం చేశారు. ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీకి అనూహ్యమైన స్పందన లభిస్తోందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు

## అందోల్ - జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎదరడం ఖాయం

**–రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**





సంగారెడ్డి జిల్లా అందోల్ - జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సోమవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఆయన మున్సిపల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీలోని 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం 4వ వార్డు అభ్యర్థినీ తిరుమల కల్పన హరికృష్ణ గౌడ్, 5వ వార్డు అభ్యర్థిని కొత్తగొల్ల మాధవి, 6వ వార్డు అభ్యర్థినీ రాచకొండ జ్యోతి, 8వ వార్డు అభ్యర్థి బండ్ల సంతోష్,1వ వార్డు అభ్యర్థి గడ్డి అరుణ్ కుమార్ లకు మద్దతుగా ఆయా వార్డులలో పాదయాత్రగా ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. వార్డులలో మహిళలతో సమావేశమై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలను మహిళలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీలో ఉన్న మహిళా సంఘాలతో చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామన్నారు. మున్సిపాలిటీలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రేషన్ కార్డుల జారీ, ఉచిత బస్సు ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు మంత్రి. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా అన్ని వార్డులలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మహిళలు, పెద్దలు, ఓటర్ల నుండి విశేష స్పందన వస్తుందని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. ఆందోల్ - జోగిపేట మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీతో కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో ఓటర్లను కలిసి పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి , మహిళలకు వడ్డీలేని రుణాలు, విద్య , వైద్య రంగాల అభివృద్ధికి చేస్తున్న కృషిని మంత్రి వివరించారు. ఆందోల్ - జోగిపేటలో 150 పడకల ఆధునిక ఆసుపత్రి నిర్మాణం, నర్సింగ్ కాలేజీలు, పాలిటెక్నిక్ కాలేజీలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్ లతో విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు.
స్థానికంగా మహిళలకు ఉపాధి కల్పించేందుకు కుటీర పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. అందోల్ - జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అన్ని వార్డులలో భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, పీసీసీ కమిటీ పర్యవేక్షకులు కైలాష్ కుమార్, కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు సురొత్తం రెడ్డి, పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు శేషా రెడ్డి, పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రజాసేవ చరిత్రలో మరో కీలక ఘట్టం

**– మూడు దశాబ్దాల సేవా బాటలో ముందుకు సాగుతున్న పొనగంటి మల్లయ్య**
**– 22వ వార్డులో కౌన్సిలర్ అభ్యర్థిగా పొనగంటి శారద -- ఆశీర్వాదం కోరుతున్న ప్రజా నాయకుడు**





జమ్మికుంట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం రోజురోజుకు ఉత్కంఠభరితంగా మారుతోంది. ఈ ఎన్నికల్లో 22వ వార్డు కేంద్రంగా ప్రజల్లో విశేష చర్చకు దారి తీస్తున్న పేరు పొనగంటి మల్లయ్య. గత మూడు దశాబ్దాలుగా జమ్మికుంట ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ, సేవే లక్ష్యంగా, సమస్యలే పరిష్కారంగా ముందుకు సాగిన నాయకుడిగా మల్లయ్యకు ప్రత్యేక గుర్తింపు ఉంది.
జమ్మికుంట మాజీ సర్పంచ్‌గా, అలాగే జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పనిచేసిన సమయంలో ఆయన అందించిన సేవలు ఈనాటికీ ప్రజల మదిలో నిలిచిపోయాయని పట్టణవాసులు గుర్తు చేస్తున్నారు. రాజకీయ లాభనష్టాలను పక్కనబెట్టి, ప్రజల కష్టసుఖాలను తనవిగా భావించిన నేతగా మల్లయ్య పేరు వినిపిస్తేనే ప్రజల్లో నమ్మకం కలుగుతుందని స్థానికులు చెబుతున్నారు.
బడుగు--బలహీనులకు అండగా నిలిచిన నాయకత్వం
పొనగంటి మల్లయ్య తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ బడుగు, బలహీన వర్గాలకు దూరంగా నిలబడలేదని, వారి కష్టకాలంలో చేదోడు--వాదోడుగా ముందుకు వచ్చారని ప్రజలు గుర్తు చేస్తున్నారు. కార్మికులు, కర్షకులు, హమాలీలు, చిరు వ్యాపారులు ఎదుర్కొనే సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది.
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఉన్న సమయంలో రైతులకు గిట్టుబాటు ధరలు, మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు, హమాలీలకు పనివేళ భరోసా, కార్మికులకు గౌరవం కల్పించడంలో కీలక పాత్ర పోషించారని రైతు సంఘాలు సైతం ప్రశంసిస్తున్నాయి. "మల్లయ్య ఉన్నంత కాలం మార్కెట్‌లో ఎవరూ అన్యాయం ఎదుర్కోలేదు" అన్న మాటలు ఇప్పటికీ వినిపిస్తూనే ఉంటాయి.
మహిళా సాధికారతకు నిదర్శనంగా పొనగంటి శారద
అదే సేవా భావనను కొనసాగించాలనే లక్ష్యంతో ఈసారి 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తన భార్య పొనగంటి శారదను ప్రజల ముందుకు తీసుకొచ్చారని మల్లయ్య తెలిపారు. మహిళలు రాజకీయంగా ముందుకు రావాలన్న సంకల్పానికి ఇది నిదర్శనమని, మహిళల సమస్యలను మహిళలే పాలనలో నిలబడి పరిష్కరించాలన్న ఆలోచనతోనే శారదను అభ్యర్థిగా నిలబెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.
పొనగంటి శారద కూడా గత ఎన్నో సంవత్సరాలుగా ప్రజల మధ్యే ఉంటూ, మహిళలు, పేద కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలను దగ్గరగా చూసిన వ్యక్తిగా పరిచయం ఉందని స్థానిక మహిళలు చెబుతున్నారు. నీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, మహిళా భద్రత, పిల్లల విద్య వంటి అంశాలపై ఆమెకు స్పష్టమైన అవగాహన ఉందని, గెలిచిన వెంటనే 22వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతుందన్న నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది.
ప్రతి మహిళను ప్రత్యేకంగా కోరుతున్న మల్లయ్య
ఈ సందర్భంగా పొనగంటి మల్లయ్య మాట్లాడుతూ,
"గత మూడు దశాబ్దాలుగా మీరు నాపై చూపిన విశ్వాసమే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. అదే నమ్మకంతో, అదే ఆశీర్వాదంతో నా భార్య పొనగంటి శారదను గెలిపించాలని కోరుతున్నాను. ముఖ్యంగా ప్రతి మహిళ ముందుకు వచ్చి ఆమెను ఆశీర్వదించాలి. మహిళల సమస్యలను మున్సిపల్ పాలనలో బలంగా వినిపించే అవకాశం ఇవ్వండి" అని విజ్ఞప్తి చేశారు.
ప్రజల స్పందన -- సేవకు గుర్తింపే ఓటు
22వ వార్డులోని కార్మికులు, రైతులు, వ్యాపారులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పొనగంటి కుటుంబానికి మద్దతుగా నిలుస్తున్నారు. "ఇది రాజకీయ ప్రయోగం కాదు, సేవకు ఇచ్చే గుర్తింపు" అంటూ శారదకు ఓటు వేయాలని ప్రజలు పరస్పరం చర్చించుకుంటున్నారు.
జమ్మికుంట పట్టణ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలన కోసం పొనగంటి శారద సరైన ఎంపిక అని, మల్లయ్య అనుభవం, శారద సేవా దృక్పథం కలిసి 22వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## జమ్మికుంట మున్సిపాలిటీలో సంచలనం సృష్టిస్తున్న కాంగ్రెస్ నాయకుడిని తరిమిన ఘటన

మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం వచ్చిన అధికార పార్టీకి చెందిన నాయకుడిని మండల మాజీ వైస్ ఎంపీపీ మంజుల తరిమిన సంఘటన జమ్మికుంట పురపాలక సంఘ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. సమీప వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉన్న ఆ నాయకుడు 20వ వార్డులోని అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న క్రమంలో అప్పుడే అదే సమయంలో కూరగాయల మార్కెట్ కు పోయి ఇంటికి వస్తున్న మాజీ వైస్ ఎంపీపీ మంజులకు ఎదురుపడటంతో అగ్రహో దగ్ధరాలైన ఆమె సదరు నాయకుడిని పట్టుకొని తప్ప తాగి రాత్రిపూట రౌడీలా దాడులు చేసే నువ్వు పగలు ప్రచారానికి వస్తావా..... అంటూ కాలికి ఉన్న చెప్పును తీసి కొట్టే క్రమంలో ఆ నాయకుడు పరుగులంకించుకున్న విషయం జమ్మికుంటలో చర్చనీయాంశమైంది. పుర ఎన్నికలకు నాలుగు రోజుల ముందు ఈ ఘటన చోటు చేసుకోవడం అధికార పార్టీని డిఫెన్స్ లో పడేసింది. ఇదే నాయకుడు వేరే పార్టీలో ఉన్నప్పుడు కొన్ని సంవత్సరాల కింద తన కుమారుడి పై దాడి చేస్తావా అంటూ అదే వార్డులోని ఒక మహిళా చెప్పుతో దేహశుద్ధి చేసిన సంఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. ఏమైందో ఏమో గాని ఆ విషయం పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి సద్దు మనిగింది. తాజాగా అలాంటి సంఘటన అదే నాయకుడికి ఇప్పుడు కూడా ఎదురు కావడంతో పట్టణంలో అది హాట్ టాపిక్ గా మారింది. మంజుల భర్త కసుబోసుల వెంకన్న కూడా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడే కావడం గమనార్హం. కొన్ని నెలల క్రితం వెంకన్న ఇంటి పైకి ఆ నాయకుడు వచ్చి అర్ధరాత్రి దాడి చేసినందుకు ప్రతీకారంగానే మాజీ వైస్ ఎంపీపీ ఈ విధంగా ప్రతి కారం తీర్చుకున్నదని ప్రజలు అనుకుంటున్నారు. తన వార్డులోనే సమీప ప్రత్యర్థి నుండి తీవ్ర పోటీని ఎదుర్కొంటున్న ఆ నాయకుడు పక్క వార్డు అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారానికి రావడం పట్ల ప్రజలు అవాక్కవుతున్నారు. ఇదే నాయకుడు హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబును మభ్యపెట్టి 10 వార్డులలో డబ్బులు తీసుకుని అభ్యర్థులను బరిలో నిలిపినట్లుగా ప్రచారం జరుగుతున్నది. గెలుపు గుర్రాలకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా తనకు డబ్బులు ఇచ్చిన వాళ్లకు మరియు ప్రత్యర్థుల నుండి డబ్బులు తీసుకుని డమ్మీ అభ్యర్థులకు టికెట్లు ఇప్పించిన ఈ నాయకుడు మరో సమీప వార్డులో పట్టపగలు నిర్దాక్షిణ్యంగా హత్య చేసిన వ్యక్తికి కాంగ్రెస్ టిక్కెట్ ఇప్పించడం పట్ల ఆ వార్డు ప్రజలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వందలాదిమంది మహిళల సమక్షంలో నిన్నా జరిగిన ఘటనపై మంజులను వివరణ కోరగా అది నిజమేనని ఆమె ధృవీకరించారు. పరారైన ఆ నాయకుడు అదే గల్లీ గుండ వస్తే చెప్పులతో దేహశుద్ధి చేయడానికి తాను చాలా సేపు అక్కడే వేచి చూశానని, కానీ అతను అటువైపు రాలేదని ఆమె తెలిపారు. ఇలాంటి నాయకులకు ప్రజలు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఆమె ప్రజలను కోరారు. ఈ సంఘటన పై ఇంటెలిజెన్స్ వర్గాలు అరా తీస్తున్నట్లు తెలిసింది.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో సత్తి దంపతులు



అనపర్తి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పలు దైవ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం అనపర్తి మండలం పులగుర్త లో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో, పెదపూడి మండలం ఏపీ త్రయం లో శ్రీ వెంకటేశ్వర స్వామి తీర్థ మహోత్సవంలో పాల్గొని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు స్వామివారికి పండ్లు, పూలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెదపూడి మండలం రామేశ్వరంలో బాల సత్తెమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జాతర మహోత్సవానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులకు గ్రామ ప్రజలు, పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీ తో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, వైసీపీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల ద్రోహి బీఆర్ఎస్

- బీసీ బిల్లును అడ్డుకున్న వ్యక్తికి బీఫామ ఎలా ఇస్తారు.?
- బహుజన సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి
- జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్



బీసీల ద్రోహి బీఆర్ఎస్ పార్టీఅని జాతీ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ ఆరోపించారు. కాచిగూడ మోతిమార్కెట్ లోని బీసీ మహాసభ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల వేళ ఆ పార్టీ బండారం బట్టబయలైందన్నారు. కోర్టుల్లో కేసు వేసి బీసీ బిల్లుకు మోకాలడ్డిన వ్యక్తికి మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో బీ ఫామ్ ఇచ్చి బీసీల పట్ల తమ చిత్తశుద్ధి ఏంటో గులాబీ నేతలు చెప్పకనే చెప్పారన్నారు. బీసీల పోరాట ఫలితంగా ప్రభుత్వం జీవో నెంబర్ 9ని తెస్తే.. దానిని వ్యతిరేకిస్తూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన దుర్మార్గుడికి బీఆర్ఎస్ టికెట్ ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. ఓవైపు గులాబీ నేతలు బీసీల పట్ల కపట ప్రేమను ఒలకబోస్తూనే... మరోవైపు తమ పార్టీ నాయకులతో బీసీ బిల్లును అడ్డుకున్నారని రాజేందర్ పటేల్ గౌడ్ ఆరోపించారు. బీసీల ఎదుగుదలను బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందనటానికి ఈ ఘటనే నిదర్శనమన్నారు. ఇప్పటికైనా గులాబీ నేతలు బహుజన సమాజానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే.. బీసీ బిల్లును అడ్డుకున్న వ్యక్తిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, లేనిపక్షంలో.. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు. బీసీలకు నమ్మక ద్రోహం చేసిన గులాబీ పార్టీని ఈ ఎన్నికల్లో బొందపెట్టాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు.

# జర్నలిస్టుల సేవలు మరువలేనివి: గడ్డం రవికుమార్

- ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘన సన్మానం





ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతనంగా ఏర్పడిన అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ మరియు కమిటీ సభ్యులకు ఆదివారం ఘనంగా సన్మానించారు. రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు కార్యాలయంలో నూతనంగా ఏర్పడిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కిషోర్ కి మరియు వారి కార్యవర్గ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు, విశ్వబ్రాహ్మణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి పాల్గొన్నారు.

# హస్మత్ పేటలో ఘనంగా గార్బి ఉత్సవాలు... ప్రత్యేక ప్రార్థనలు చేసిన టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్..




కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని హస్మత్ పేటలో శనివారం రాత్రి గార్బి షరీఫ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అల్లా దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నిర్వాహకులను అభినందించారు. మతసామరస్యానికి ప్రత్యేకలుగా పండుగలు నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, దండుగుల యాదగిరి, మల్లికార్జున,అస్లాం, హమీద్ ,షహేన్షా, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు...

**– లక్షల్లో దండుకుంటూ చూసి చూడనట్టుగా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు...**
**– సీజ్ చేసిన బవనాలలో యధావిధిగా కొనసాగుతున్న పనులు...**



కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. పరిమితికి మించి నిర్మాణాలు వెలిస్తే అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికార యంత్రాంగం కాసులకు కక్కుర్తి పడుతూ చూసి చూడనట్టు వ్యవహరించడంతో నిర్మాణదారులు పేట్రేగిపోతున్నారు. డిసి స్థాయి అధికారి మొదలుకొని కిందిస్థాయి సిబ్బంది అవినీతి కారణంగా సర్కిల్ ఆదాయానికి భారీగా గండి పడడమే కాకుండా అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని స్థానికంగా తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లో నిర్మాణం జరుగుతున్న భవనాలలో దాదాపు 60 శాతానికి పైగా భవనాలు అనుమతులకు విరుద్ధంగా వేలుస్తున్నాయనేది జగమెరిగిన సత్యం. నిబంధనలు ఉల్లంఘిస్తే ఉక్కుపాదం మోపే అధికారం ఉన్న అధికారులే ఉదాసీనంగా వ్యవహరించడంతో బిల్డర్లు చెలరేగిపోతున్నారు. కూకట్పల్లి లోని మెట్రో సమీపంలోని మైత్రి నగర్ ప్రధాన రహదారిలో 600 చదరపు గజాలకు సంబంధించి స్టిల్ ప్లస్ ఫోర్ పర్మిషన్లు తీసుకొని అదనంగా రెండు ఫ్లోర్లు వేయడం దాన్ని అధికారులు పట్టించుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. అంతేకాకుండా సదరు నిర్మాణదారుడు పార్కింగ్ కోసం వదిలిన గ్రౌండ్ ఫ్లోర్లో ఏకంగా నాలుగు షెటర్లు ఏర్పాటు చేసి నిర్మిస్తున్నాడు. దారిన పోయే ప్రతి ఒక్కరికి బహిరంగంగా కనిపించే ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణం విషయమై కొంతమంది ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కూకట్పల్లి సర్కిల్ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అయితే సదరు నిర్మాణదారుడు దొడ్డిదారిగా పెద్ద మొత్తంలో డిసితో సహా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులకు ముడుపులు అప్పజెప్పి చకచక నిర్మాణాన్ని పూర్తి చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదుల ఆధారంగా అధికారులు ఈ భవనాన్ని సీజ్ చేసినప్పటికీ యధావిధిగా పనులు చేసుకో పోతుండడం అనుమానాలకు తావిస్తోంది. అవినీతి అధికారులు ఇస్తున్న భరోసాతో అక్రమ నిర్మాణదారులు యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలను పూర్తిచేసుకుపోతున్నారు. కూకట్పల్లి ప్రాంతంలో ఇచ్చిన అనుమతి మేరకు భవనాలు నిర్మించకుండా సెడ్ బాక్స్ వదలకుండా ఏకంగా గ్రౌండ్ ప్లస్ సిక్స్ అంతస్తులు నిర్మించుకుంటు పోతున్న కూకట్పల్లి ప్రాంతంలో అడిగినాదుడే కరువయ్యాడు. అప్పుడప్పుడు పత్రికల్లో కథనాలు వస్తే టౌన్ ప్లానింగ్ అధికారి సిబ్బంది వెళ్లి నామమాత్రపు నోటీసులు ఇవ్వడం,గంపలు, పారలు తీసుకువెళ్లడం తర్వాత బేరసారాలు కుదుర్చుకోవడం పరిపాటిగా మారింది. అధికారుల జేబులు నిండిన వెంటనే త్వరగా రంగులు వేసుకోండి లోపలి పనులు త్వరగా చేసుకోవాలని బిల్డర్లకు సలహాలు కూడా ఇస్తున్నట్లు సమాచారం. ఇప్పటికైనా మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి కూకట్పల్లి విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటున్న టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు సిబ్బందిని దారిలో పెట్టాలని, అలాగే కూకట్పల్లిలో జోరుగా కొనసాగుతున్న అక్రమ బహుళ అంతస్తుల భవనాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు.

**అనుమతులకు మించి నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు పెడతాం... డిసి గంగాధర్**

కూకట్పల్లి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ కమిషనర్ గంగాధర్ ను ప్రభాత వార్త వివరణ అడిగితే నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని,అనుమతికి మించి నిర్మించిన భవనాలన్నింటినీ కూల్చివేస్తామని స్పష్టం చేశారు. బిల్డర్లు, ప్రజలు టౌన్ ప్లానింగ్ నిబంధనల మెరకే భవనాలు నిర్మించుకోవాలని ఉల్లంగించిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు.

# కలికల్మష నాశనం - హరినామ సంకీర్తనం



ప్రస్తుత కలియుగంలో హరినామ సంకీర్తన చేయడం ద్వారా మనిషిలోని కల్మషాలన్ని దూరం చేసుకోవచ్చని హైదరాబాద్ నార్సింగి హరేకృష్ణ మందిరం బాధ్యులు శ్రీ గోకులేష్ ప్రభుజీ ఉద్బోధించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు సాయిరాం కాలనీలో 193వ నగర సంకీర్తన వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కాలనీలోని పోచమ్మ ఆలయ ప్రాంగణంలో జరిగిన సత్సంగ సమావేశంలో ప్రభుజీ భక్తులనుద్దేశించి ప్రసంగించారు. సత్యయుగం, ద్వాపర, త్రేతా యుగాలలో భగవదనుగ్రహం కోసం ఋషి పుంగవులు వేల సంవత్సరాలు తపస్సు చేసేవారని అయితే ప్రస్తుత కలియుగంలో స్వల్పకాల జీవన వ్యవధిలో హరేకృష్ణ మహామంత్రాన్ని జపించడమే ముక్తికి సోపాన మార్గమని సూచించారు. ఏడు పదుల వయస్సులో శ్రీల ప్రభుపాదుల వారు ప్రపంచంలోని పలు ప్రాంతాలలో హరేకృష్ణ మహామంత్రాన్ని విస్తరింపజేశారని, అంతేకాకుండా భగవద్గీతను, భాగవతాన్ని సంస్కృతం నుండి ఆంగ్లం లోకి అనువదించి 108 మందిరాలను నిర్మింపజేసారని వివరించారు. విషయ వాంఛలను త్యజించి కృష్ణ భక్తిలో నిమగ్నం అవడం వల్లే ఇది సాధ్యపడిందని చెప్పుకొచ్చారు. భగవంతుడిని సేవించే ప్రతి భక్తుడికి శ్రీకృష్ణుడు అత్యంత ప్రీతిపాత్రుడని చెబుతూ భక్తుడు ఒక అడుగు ముందుకు వేస్తే భగవంతుడు పది అడుగులు మనవైపు వేస్తాడన్న విషయాన్నీ గ్రహించాలని హితవు పలికారు. మనిషి చేసే ఏ పనినైనా భగవన్నామంతో ప్రారంభిస్తే అవరోధం అనేదే ఉండదని పేర్కొన్నారు. అంతకుముందు హరినామ సంకీర్తన చేస్తూ, కీర్తనలు ఆలపిస్తూ సాయిరాం కాలనీలో శోభాయాత్ర నిర్వహించారు. జగన్నాథ్, సుభద్ర, బలరాముడి కీర్తనలు, పాండురంగడి భజనలు, మాధవుడి మనోహరమైన గీతాలు ఆహుతులను ఆకట్టుకొన్నాయి. అనంతరం జహీరాబాద్ పద్మశాలి సంఘం కోశాధికారి రంగా అరుణ్ కుమార్ భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.

**కన్నుల విందుగా పల్లెసంకీర్తన**

జహీరాబాద్ మండలం హుగ్గెల్లి హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో హుగ్గెల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం నాడు 158వ పల్లెసంకీర్తన కన్నుల పండుగగా జరిగింది. చిన్నారులతో పాటు గ్రామస్థులు 'హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే– హరేరామ హరేరామ రామ రామ హరే హరే' అంటూ నినందిస్తూ శోభాయాత్ర జరిపారు. హనుమాన్ మందిరం నుండి మొదలైన శోభాయాత్ర గ్రామ వీధులను కలియ తిరుగుతూ భజనలు చేశారు. సాంప్రదాయ వస్త్రధారణ ధరించి భక్తులు చేసిన సంకీర్తనతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోహీర్ ,జహీరాబాద్ లో మాజి మంత్రి సిద్దిపేట శాసనసభ్యుడు తన్నీరు హరీష్ రావు పర్యటించడం జరిగింది.

**ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రోడ్ షోలలో మాట్లాడుతూ..**








రాష్ట్రంలో రోడ్లన్నీ గుంతల మయంగా మారితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్లకు మాత్రం గంతల మయంగా మారింది.
గల్లీల్లో వీధి దీపాలు మార్చడం లేదు గానీ.. రేవంత్ రెడ్డి భాష మాత్రం వీధి రౌడీలా తయారైంది.
ఒక ముఖ్యమంత్రి ఉండాల్సిన పద్ధతి ఇదేనా? ఇంత వెకిలిగా ప్రవర్తించడాన్ని మీరు మెచ్చుకుంటున్నారా?
కాంగ్రెస్ దద్దమ్మ పాలనలో కేసీఆర్ కష్టపడి కట్టిన మిషన్ భగీరథను కనీసం నడిపే తెలివి కూడా లేకపోయింది.
రేవంత్ రెడ్డి వచ్చాక దోమల నివారణకు ఫాగింగ్ లేదు గానీ.. పాలనలో అంతా ఫ్రాడింగ్ నడుస్తోంది.
గల్లీల్లో మురుగు నీరు పారుతుంటే.. ముఖ్యమంత్రి నోటి నుంచి అంతకంటే దారుణమైన మురికి మాటలు వస్తున్నాయి.
రేవంత్ రెడ్డి పాలనలో పేదలకు స్కీంలు బంద్ అయ్యాయి, కాంగ్రెస్ నాయకులకు స్కాంలు మాత్రం ఫుల్లుగా నడుస్తున్నాయి.
రేవంత్ రెడ్డి ప్రజలకు చేసింది ఏమీ లేదు.. గొప్పగా చెప్పుకోవడానికి ఒక్క పని లేదు.
అందుకే కేసీఆర్ మీద విషం చిమ్మే మాటలు మాట్లాడుతున్నాడు. ఆయన పాలనలో పిచ్చితనమే తప్ప పచ్చదనం ఎక్కడా లేదు.
తండ్రి వయస్సు ఉన్న కేసీఆర్ ని పట్టుకొని, కనీస గౌరవం, నీతి లేకుండా మాట్లాడుతున్నాడు.
కేటీఆర్ కు ఇంగ్లీష్ వచ్చని తిడతాడు, నా పొడుగును చూసి నన్ను తిడతాడు. అసలు ముఖ్యమంత్రి అంటే ఇలాగేనా ఉండేది?
అతి నీచమైన బూతులు మాట్లాడిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించుకున్నాడు. చరిత్రలో ఎవరైనా నిలవాలి కానీ.. ఇలా రేవంత్ రెడ్డిలా చరిత్రహీనుడిగా మిగిలిపోకూడదు.
రేవంత్ రెడ్డికి మున్సిపల్ శాఖ కూడా ఉంది. కానీ ఆయన నోరు కచ్రా .. ఆయన చూస్తున్న మున్సిపాలిటీల్లోనూ అంతా కచ్రానే.
కేసీఆర్ రాష్ట్రాన్ని తెచ్చి, అభివృద్ధి చేసి చూపించారు.
కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా ఎన్నో పథకాలు ఇచ్చారు. కానీ కాంగ్రెస్ వచ్చాక అవన్నీ బంద్ అయ్యాయి.
జహీరాబాద్ అభివృద్ధి కోసం గతంలో రూ. 200 కోట్లు ఖర్చు చేశాం. బాగారెడ్డి ఫ్లై ఓవర్ వేయించాం, గల్లీ గల్లీలో రోడ్లు వేయించాం.
నేను మంత్రిగా ఉన్నప్పుడు పనుల నాణ్యత చూడటానికి సైకిల్ మీద తిరిగిన రోజులు ఉన్నాయి.
కాంగ్రెస్ వచ్చాక జహీరాబాద్ లో ఎక్కడి గొంగలి అక్కడే అన్నట్లుగా తయారైంది. ఒక్క పని కూడా చేయలేదు.
తులం బంగారం ఏమైంది అని అడిగితే రేవంత్ రెడ్డి నోరు మెదపడు.. మహిళలకు ఇస్తానన్న రూ. 2500 మహాలక్ష్మి ఏమైంది అంటే మాట్లాడడు. ప్రశ్నిస్తే మాకు నోటీసులు ఇస్తున్నాడు.
నాకు నోటీసులు ఇస్తేనో, నా మీద కేసులు పెడితేనో పేదోళ్ల కడుపులు నిండుతాయా? మీరు వంద నోటీసులు ఇచ్చినా భయపడేది లేదు.. మహాలక్ష్మి పైసలు వచ్చే దాకా మీ వెంట పడుతూనే ఉంటాం.
కేటీఆర్ ను తిట్టే బదులు.. రోడ్ల మీద ఉన్న గుంతలు పూడ్చు. ఈ ఎన్నికల్లో ఓటు అనే కొరడాతో ప్రజలు రేవంత్ రెడ్డికి వాతలు పెట్టాలి.
నా పొడుగు గురించి, కేటీఆర్ ఇంగ్లీష్ గురించి మాట్లాడే రేవంత్ రెడ్డికి.. ఇంగ్లీష్ రాదు, పాలన రాదు. కేసీఆర్ గారిని చూసి పాలన ఎలా చేయాలో నేర్చుకో.
మైనార్టీల సంక్షేమం గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ కు లేదు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ముస్లిం మైనార్టీకి మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని బీఆర్ఎస్ నిలదీస్తేనే.. దిగివచ్చి అజారుద్దీన్ కు ఇప్పుడు మంత్రి పదవి ఇచ్చారు.
బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ.. మేము నియత్ ఉన్న వాళ్లం. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఒక్క హిందూ-ముస్లిం గొడవ జరగలేదు.
తెలంగాణ అంటేనే బీఆర్ఎస్ కామ్.. బీఆర్ఎస్ కా నామ్.
కానీ ఎంఐఎం పార్టీ మహారాష్ట్రలో బీజేపీతో అంటకాగుతోంది. అక్కడ ఏకంగా మేయర్, డిప్యూటీ మేయర్ స్థానాలను బీజేపీతో పంచుకుంది. అక్కడ బీజేపీతో కలిసి పని చేస్తూ.. జహీరాబాద్ లో లౌకికవాదం గురించి మాట్లాడితే ఎలా నమ్ముతాం?
రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చి మరీ ప్రజలను మోసం చేశారు.
బాండ్ పేపర్ రాసిచ్చి కూడా రెండున్నరేళ్లలో హామీలు అమలు చేయని వాళ్లు.. ఇప్పుడు మళ్లీ కొత్త బాండ్ పేపర్లు రాసిస్తామంటే ఎవరు నమ్ముతారు?అది అంతా బూటకం. కొత్త పథకాలు ఇవ్వకపోగా ఉన్న పథకాలన్నీ బంద్ పెట్టారు. సర్వేలన్నీ బీఆర్ఎస్ వైపే ఉన్నాయి. జహీరాబాద్ మున్సిపాలిటీల్లో ఎగిరేది గులాబీ జెండానే. జహీరాబాద్ లో జరిగిన అభివృద్ధి కేసీఆర్ వల్లే సాధ్యమైంది. అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటేయాలి.

# ఈఎన్సిగా రమేశ బాబు నియామకం

ఎట్టకేలకు తెలంగాణ ప్రభుత్వం నీటిపారుదల శాఖ ఈఎన్సీని నియమించింది. గత నెలలో పదవీ విరమణ పొందిన అంజద్ హుస్సేన్ స్థానంలో ఓలేటి వెంకట రమేశ్ బాబును నియమించింది. ఈ మేరకు నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. ఇరిగేషన్ శాఖ ఈఎన్సీ నియమాకంపై ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వెంకట రమేశ్‌బాబుకు ఈఎన్‌సీగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ రేవంత్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఆయన సూర్యాపేట, ఖమ్మం జిల్లాల చీఫ్ ఇంజినీర్ ర్) స్థానం అత్యంత కీలకం. గతంలో ఈ శాఖను 19 టెరిటో రియల్స్‌గా విభజించగా మైనర్, మీడియం, మేజర్ ప్రాజెక్టులన్నీ ఒకే గొడుగు కిందికి తీసుకొచ్చి ఆయా చీఫ్ ఇంజినీర్లకే బాధ్యతలను అప్పగించింది. అన్ని విభాగాలపై పూర్తిస్థాయి నిర్ణయాధికారాన్ని ఈఎన్సీకే కట్టబెట్టింది. ఇరిగేషన్ శాఖ, డ్యామ్ సేఫ్టీకి సంబంధించి రాష్ట్రస్థాయి కమిటీల్లోనూ ఈఎన్సీకే పూర్తి అధికారాలున్నాయి. ఇప్పటివరకు ఈఎన్సీగా పనిచేసిన అంజద్ హుస్సేన్ జనవరి 31న విరమణ పొందారు. సాధారణంగా కీలకమైన స్థానం ఖాళీ అవుతుంటే ముందుగానే తాత్కాలికంగానైనా ఇన్‌చార్జిని నియమించడం పరిపాటి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వారం రోజులైనా భర్తీ చేయకపోవడం ఇటీవల చర్చనీయాంశంగా మారింది. అయితే ఈఎన్సీ జనరల్ స్థానం భర్తీ కాకపోవడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ మధ్య పేచీనే కారణమనే చర్చ జోరుగా వినిపిస్తున్నది.



# నన్ను నేను అంగీకరించడానికే ఎంతో సమయం

చిత్ర పరిశ్రమలోకి వచ్చిన కొంతకాలం వరకూ కూడా తనలో ఆత్మవిశ్వాసం చాలా తక్కువగా ఉండేదని, ఆ తర్వాతే అది పెరిగిందని చెబుతోంది మృణాల్ ఠాకూర్. ఆమె, సిద్ధాంత్ చతుర్వేది జంటగా నటించిన చిత్రం 'దో దివానే సెహర్ మే'. రవి ఉద్యవార్ తెరకెక్కించిన ఈ చిత్రం ఈ నెల 20న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న మృణాల్ మాట్లాడుతూ.. "చిన్నప్పటి నుంచే నాకు కొంచెం ఆత్మవిశ్వాసం తక్కువగా ఉండేది. చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టిన తర్వాత కూడా అంటే.. ఇటీవలే విడుదలైన నా సినిమా 'సన్ ఆఫ్ సర్దార్ 2' వరకు కూడా నేను అలానే భావించేదాన్ని. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారింది. నన్ను నేను అంగీకరించడానికి, అందంగా ఉన్నానని తెలుసుకోవడానికి నాకు ఇంత సమయం పట్టిందా అనిపిస్తుంద"ని అంది.

# క్రేజీ కాంబో.. ప్రోమోతో సిద్ధమా!

కథానాయకులు రజనీకాంత్ – కమల్‌హాసన్ కలిసి నటించనున్న మల్టీస్టారర్ కోసం సినీప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రేజీ కాంబోలో రూపొందనున్న సినిమాకి నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించనున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. 'ఈ ప్రాజెక్ట్ చర్చల దశలో ఉంద'ని సౌందర్య రజనీకాంత్ కూడా ఇటీవల స్పష్టత ఇవ్వడంతో దీనిపై అంచనాలు రెట్టింపయ్యాయి. అయితే ఇప్పుడీ చిత్రానికి సంబంధించి మరో ఆసక్తికర వార్త బయటకొచ్చింది. ఈ సినిమా ప్రకటనకు సంబంధించిన ప్రోమో చిత్రీకరణ చెన్నైలో మొదలైందని సమాచారం. దీనికోసం ఓ ప్రత్యేక సెట్‌ను సిద్ధం చేసినట్లు తెలిసింది. త్వరలోనే ఈ ప్రచార చిత్రంతోనే ఈ మల్టీస్టారర్‌ను అధికారికంగా ప్రకటించనున్నారని తెలుస్తోంది. దీన్ని రెడ్ జెయింట్ మూవీస్, రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ సంయుక్తంగా నిర్మించే అవకాశముంది.





# రిటైర్మెంట్ కాదు.... విరామం అంతే

బాలీవుడ్ యువ హీరో విక్రాంత్ మాస్సే గతంలో తన నటనకు కొన్ని నెలల విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై సామాజిక మాధ్యమాలలో ఆయన సినిమాలకు శాశ్వతంగా దూరమవుతున్నారని కూడా ప్రచారం జరిగింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న విక్రాంత్.. తన రిటైర్మెంట్‌ని అందరూ తప్పుగా అర్థం చేసుకున్నారంటూ దానికి గల కారణాల్ని వెల్లడించారు. "నేను చెప్పాలనుకుంటున్న విషయాన్ని తక్కువ పదాలలో చెప్పేసరికి అందరూ దాన్ని తప్పుగా అర్థం చేసుకున్నారు. నేను విరామం తీసుకుందామనుకున్నాను కానీ, శాశ్వతంగా నటనకు దూరమవుతానని చెప్పలేదు. ఆ సమయంలో నేను తీవ్ర ఒత్తిడిలో ఉన్నా. అందుకే కొన్ని రోజులు విరామం ప్రకటించా. అందరూ నేను ఇండస్ట్రీకి శాశ్వతంగా దూరమవుతానని భావించారు. రోజులో 14, 16 గంటలు పనిచేయడం చాలా కష్టంగా అనిపించింది. వరుస ప్రాజెక్ట్‌లతో అలసిపోయాను. కెరీర్‌లో నేను చాలా బిజీగా ఉన్నా టైమ్‌లో నా బిడ్డ జన్మించాడు. తన మొదటి నా కొడుకు మొదటిసారి 'నాన్న' అని పలికిన క్షణం.. నేను తన దగ్గర లేకపోవడం బాధను కలిగించింది. వృత్తిపరమైన విజయాలతో ప్రజాదరణ పొందవచ్చు. కానీ, నా బిడ్డ బాల్యంలోని జ్ఞాపకాలను కోల్పోతాననిపించింది. ఆ ఆలోచనలతో పనిచేస్తున్న క్షణాలను ఆస్వాదించలేకపోతే విజయంలో అర్థమేముంటుందని.. ఏడు నెలల విరామంతో కుటుంబ జీవితానికి ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించుకున్నా. ఆ సమయంలో నేను చేసిన సినిమాలన్నీ మంచి విజయం సాధించాయి. ఎంత హిట్ అయినప్పటికీ ఏడాదికి నాలుగు చిత్రాలు చేయడం కష్టమే" అని చెప్పారు. విక్రాంత్ ఈ బ్రేక్ తర్వాత గతేడాది 'ఆంఖోన్ కీ గుస్తాఖియాన్' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించాడు. ఆయన తదుపరి 'ఓ రోమియో', ఓటీటీ వేదికగా త్వరలో విడుదల కానున్న 'ముసాఫిర్ కేఫ్'లలో కనిపించనున్నాడు.

# అజిత్‌తో శివకార్తికేయన్.. స్ఫూర్తిదాయకమంటూ పోస్టు.. ఫొటోలు వైరల్

అబుదాబిలో జరుగుతున్న 'యాస్ స్పీడ్ ఫెస్టివల్'లో ప్రముఖ నటుడు, ప్రొఫెషనల్ రేసర్ అజిత్ ను మరో నటుడు శివకార్తికేయన్ కలిశారు. ఆయనతో దిగిన ఫొటోలను అభిమానులతో పంచుకుంటూ.. 'స్ఫూర్తిదాయకమైన వ్యక్తితో ఒకరోజు' అంటూ ఆనందం వ్యక్తం చేశారు. చేసే పనిపై ఆసక్తి, అంకితభావం అంటే ఏంటో ప్రత్యక్షంగా చూశానంటూ అజిత్‌ను కొనియాడారు.



ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 'కాంబినేషన్ అదిరింది' అంటూ ఈ హీరోల ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు.

రేసింగ్‌లో అజిత్ టీమ్ అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటిన సంగతి తెలిసిందే. అబుదాబిలోని యాస్ మెరినా సర్క్యూట్‌లో జరుగుతున్న రేస్‌లో పాల్గొంది. నేటి (ఫిబ్రవరి 8) ఫెస్టివల్ పూర్తికానుంది. అజిత్ రేసింగ్ కెరీర్‌పై ఓ ప్రాజెక్టు తెరకెక్కించనున్నట్లు దర్శకుడు ఎ.ఎల్. విజయ్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పడం గమనార్హం. సినిమాల విషయానికొస్తే.. గతేడాది 'విదాముయార్చి', 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో ప్రేక్షకుల ముందుకొచ్చారు అజిత్. శివ కార్తికేయన్ లేటెస్ట్ మూవీ 'పరాశక్తి' జనవరిలో థియేటర్లలో విడుదలైంది. ప్రస్తుతం ఓటీటీ 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది.

# 2027 సంక్రాంతికి అక్కినేని హీరో మూవీ.. 'అన్నపూర్ణ స్టూడియోస్' ఆసక్తికర పోస్టు



సినిమాల పరంగా సంక్రాంతి సీజన్‌కు ఎంతటి క్రేజ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆ పండగను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేకంగా సినిమాలు చేసేవారూ ఉన్నారు. 2027 సంక్రాంతికి తమ నిర్మాణ సంస్థ నుంచి ఓ సినిమా రానుందని 'అన్నపూర్ణ స్టూడియోస్' (ౕూఅఋజూబతీఋ ౕబఒఆశీం) తాజాగా ప్రకటించడంతో.. అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. హీరో, సినిమా పేరు తదితర వివరాలేవీ వెల్లడించకుండా.. మూవీ రిలీజ్ డేట్ మార్క్ చేసుకోండంటూ అప్పుడే ప్రమోషన్‌ను ప్రారంభించింది. "వాసివాడి తస్సాదియ్యా.. 2027 సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తే పండగ ఇంకా కలర్‌ఫుల్ ఉంటుంది కదా" అంటూ సినిమా జనవరి 15న విడుదల కానుందని ప్రకటించింది. 'సోగ్గాడే చిన్నినాయనా', 'బంగార్రాజు' తర్వాత నాగార్జున హీరోగా దర్శకుడు కల్యాణ్ కృష్ణ మరో సినిమా తెరకెక్కించే అవకాశాలున్నాయంటూ ప్రచారం జరుగుతోంది. నిర్మాణ సంస్థ అప్‌డేట్‌తో దానికి బలం చేకూరినట్లైంది. వాసివాడి తస్సాదియ్యా.. 'బంగార్రాజు'లోని ఫేమస్ డైలాగ్. పైగా సోగ్గాడు కాకుండా 'సంక్రాంతికి సోగ్గాళ్లు' అని పేర్కొన్నారు. 'బంగార్రాజు'లో నాగార్జున, నాగచైతన్య కలిసి నటించిన సంగతి తెలిసిందే. మళ్లీ ఈ ఇద్దరితోనే దానికి కొనసాగింపుగా కల్యాణ్ కృష్ణ మరో సినిమా చేస్తున్నారా? వేరే కథను తెరకెక్కిస్తున్నారా? నాగార్జున- కల్యాణ్ కాంబినేషన్‌ను దృష్టిలో పెట్టుకుని 'సంక్రాంతి సోగ్గాళ్లు' అన్నారా? తెలియాలంటే వేచి చూడాల్సిందే.

ఈ అగ్ర హీరోల సినిమాలు సైతం: చిరంజీవి- బాబీ, బాలకృష్ణ- గోపీచంద్ మలినేని, వెంకటేశ్- అనిల్ రావిపూడి సినిమాలు సైతం 2027 సంక్రాంతికి వచ్చే అవకాశాలున్నాయి. ఒకవేళ ఈ నలుగురు అగ్ర హీరోల సినిమాలు ఒకేసారి బాక్సాఫీసు వద్ద సందడి చేస్తే.. తెలుగు ప్రేక్షకులకు నిజంగా పండగే.

# కఠిన విమర్శలైనా.. మార్చుకుంటాను!

విమర్శల నుంచి తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పుడు.. వ్యక్తిగతంగా సవాలుగా అనిపిస్తోందీ అంటోంది బాలీవుడ్ తార శనయా కపూర్. బాలీవుడ్ విలక్షణ నటుడు సంజయ్ కపూర్ కుమార్తె శనయ గతేడాది 'ఆంఖోన్ కి గుస్తాఖియాన్' సినిమాతో కథానాయికగా హిందీ చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె చిత్రపరిశ్రమలో ఎదురయ్యే ట్రోల్స్ గురించి పలు అంశాల్ని పంచుకుంది. "నేను ప్రేక్షకుల అభిప్రాయాలను గౌరవిస్తాను. నా నటన గురించి వాళ్లు ఏమనుకుంటున్నారో తెలుసుకోకుండా ఉంటే ఇండస్ట్రీలో నేను ఎలా రాణించగలను. చిత్రసీమలోకి వచ్చాక వివిధ రకాల విమర్శలు ఎదురవుతుంటాయని నాకు తెలుసు. అవి నా నటనపై వ్యక్తపరిచిన అభిప్రాయాలు అయితే.. వాటిని చాలా కఠినంగా వ్యక్తపరిచినా నేను వాటిని మార్చుకోవాలి అనుకుంటా. కానీ కొన్ని విమర్శలు వ్యక్తిగతంగా నా అందం గురించి ఉంటాయి. ఇలాంటివి విన్నప్పుడు కొంచెం ఎక్కువ బాధ కలుగుతుంది. అప్పుడు నాకు అత్యంత సన్నిహితురాలు నా తల్లితో ఈ విషయాల్ని పంచుకుంటాను. ఇండస్ట్రీలో ఇలాంటి పరిస్థితులు ఎదురవుతాయి కాబట్టి బాధ కలిగినా వాటిని అంగీకరించడమనేది చాలా ముఖ్యం"అని చెప్పుకొచ్చింది. సర్వైవల్ డ్రామాగా రూపొందిన 'తు యా మే' చిత్రంతో ఈ నెల 13న ప్రేక్షకుల్ని పలకరించనుందీ శనయ.

